# వరద హామీలు అమలయ్యేదెప్పుడో...?

- హామీలు గుప్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- మళ్ళీ ముంచుకొస్తున్న వరదల కాలం
- అయోమయంలో గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు
- హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న వరద బాధిత కుటుంబాలు

వివరాలు 16 లో..

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 26, జూన్, 2023 16 పేజీలు

## అక్రమ కట్టడాలకు 'ప్లానింగ్' అధికారి ఎవరు.?



2 లో..

- గూడెంలో యధేచ్ఛగా అక్రమ కట్టడాలు
- 'సంజీవని' అక్రమ నిర్మాణానికి భారీగా ముడుపులు
- అక్రమార్కులకు బ్యాక్‌బోన్‌గా మున్సిపల్ అధికారులు
- నన్ను ఎవడూ ఆపలేడు అంటున్న భవన యజమాని
- తూతూ మంత్రంగా నోటీసులు
- ప్లానింగ్ అధికారి చేతిలో కీలు బొమ్మగా మున్సిపల్






# అక్రమ కట్టడాలకు 'ప్లానింగ్' అధికారి ఎవరు.?

- గూడెంలో యధేచ్ఛగా అక్రమ కట్టడాలు
- 'సంజీవని' అక్రమ నిర్మాణానికి భారీగా ముడుపులు
- అక్రమార్కులకు బ్యాక్‌బోన్‌గా మున్సిపల్ అధికారులు
- నన్ను ఎవడూ ఆపలేడు అంటున్న భవన యజమాని
- తూతూ మంత్రంగా నోటీసులు
- ప్లానింగ్ అధికారి చేతిలో కీలు బొమ్మగా మున్సిపల్ అధికారి
- గూడెంలో అక్రమ కట్టడాలకు అడ్డేలేదా.?
- మున్సిపాలిటీ ఆదాయానికి లక్షల్లో గండి
- అధికారులు స్పందిస్తేనే సంజీవని చిట్‌ఫండ్ బాధితులకు భరోసా.!
- యాక్షన్ తీసుకుంటాం... అని చెప్పడం తప్ప ఆచరణ శూన్యమే...
- ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు ఎలా ఇచ్చారు.?




కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 25 – ప్రభాతవార్త:

"మనం ఏ పనిచేసినా ప్లానింగ్ ప్రకారం చేయాల్సిందే... ప్లానింగ్ లేకపోతే ఆ పని సక్సెస్‌ఫుల్‌గా జరగదు... అందులో మనం విజయం సాధించలేము... ఇది తెలుసుకున్న వారు ఖచ్చితంగా తాము ఏ పని మొదలుపెట్టినా ప్లానింగ్ ప్రకారం చేస్తారు... అలాగే కొత్తగూడెం మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ భవన నిర్మాణాలకు 'ప్లానింగ్' ఎవరిదో కానీ యధేచ్ఛగా నిర్మాణ పనులు జరుగుతూనే ఉన్నాయి... అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు దగ్గరుండి పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రజలు రూపాయి రూపాయి కూబడెట్టి దాచుకున్న డబ్బులను చిట్‌పండ్‌లో పెట్టి తమ అవసరాలకు చిట్టీలు ఎత్తుకొని వాడుకుందామని అనుకున్న నిరుపేదల జీవితాల్లో కన్నీళ్లే మిగిల్చింది సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ. అయితే ఆ కంపెనీకి సంబంధించిన భవనం ఉండటంతో బాధితులు కొంత ఊరట చెందారు. ఆభవనం ద్వారా అయినా తమకు ఎలాగోలా డబ్బులు వచ్చేస్తాయనుకొని అనుకుంటున్న వారికి మరో ఎదురుదెబ్బ తగులుతోంది. సంజీవని చిట్‌ఫండ్ భవనం వేరొకరి చేతిలోకి వెళ్లిపోయింది... దాన్ని సదరు యజమానుడు రూపురేఖలు మార్చేసి బహుళ అంతస్తు నిర్మాణం చేపడుతున్నాయి. అసలు ఆ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా యధేచ్ఛగా పనులు కొనసాగుతున్నాయి. తూతూ మంత్రంగా అధికారులు నోటీసులు ఇస్తూ.. మరలా రెండు మూడు రోజుల్లో నిర్మాణ పనులు చేపట్టడం షరా మామూలే అయిపోయిందని, అధికారులు భారీగానే ముడపులు తీసుకొని బ్యాక్‌బోన్‌గా ఉంటూ ఈ పనులు చేయిస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

## - అక్రమ కట్టడాలకు 'ప్లానింగ్' అధికారి ఎవరు.?

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సంజీవని చిట్‌ఫండ్ ప్లానింగ్ బిల్డింగ్ వెనుక మున్సిపల్ ప్లానింగ్ అధికారి హస్తం ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. సదరు టీపీవో కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందని చెప్తున్నారు. అక్రమార్కులకు బ్యాక్‌బోన్‌గా ఉంటూ నిర్మాణ పనులు దగ్గరుండి చేయిస్తున్నారంటూ చెప్తున్నారు. ఈ విషయం బయటికి తెలియకుండా జాగ్రత్తగా మ్యానేజ్ చేస్తున్నట్లు ఆరోపనలు వస్తున్నాయి. అసలు కొత్తగూడెం మున్సిపాలిటీలో ఏం జరిగినా సదరు అధికారి ప్లానింగ్ ప్రకారమే జరుగుతోందని చెప్పకనే తెలుస్తోంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం, కూతవేటు దూరంలో కలెక్టరేట్, దినదినాభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక ప్రాంతం మనది. జిల్లా కేంద్రం కావడంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. బహుళ అంతస్తులు వెలుస్తున్నాయి. అయితే మున్సిపాలిటీలో భవన నిర్మాణాలకు అనుతులు తీసుకోవాల్సిన వారు సదరు అధికారికి ముడపులు ఇవ్వడం వల్ల ఆయన అనధికారికంగా ఆదేశాలు జారీ చేసి నిర్మాణ పనులు చెకచెక జరుగుతున్నాయి. ఉన్నతాధికారులందరి కళ్లుగప్పి వారికి తెలియకుండా చాపకింద నీరులా తన జేబులో లక్షల్లో ముడుపులు వేసుకొని అక్రమ నిర్మాణాలకు బ్యాక్‌బోన్‌గా మారుతున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## - నన్ను ఎవడూ ఆపలేడు అంటున్న భవన యజమాని...

ప్రస్తుతం కొత్తగూడెంలో హాట్ టాపిక్‌గా సంజీవని చిట్‌పండ్ భవనం ప్రస్తుత యజమాని భారీగా ముడుపులు ఇచ్చుకొని నిర్మాణ పనులు యధావిధిగా చేయిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా అని అడిగితే మాత్రం నన్ను ఎవడూ ఆపలేడు... అంటూ సదరు యజమాని చెప్తున్న తీరును చూస్తుంటే అధికారులకు ఏ మేరకు లంచం ఇచ్చి ఉంటారో తెలుస్తోంది. కేవలం ప్లానింగ్ అధికారికే ఇంత పలుకుబడి ఉంటే... ఇంకా మున్సిపల్ ఉన్నతాధికారులకు ఏ మేరకు ముడుపులు అంది ఉంటాయోనని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సదరు అధికారులు భారీగానే లంచం తీసుకొని ఈ భవన నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డు లేకుండా చూస్తున్నారంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. గతంలో ఆ భవనం కూలగొట్టేశారు... ఆ కేసు కూడా కోర్టులో నడుస్తోంది. ఎలాంటి తీర్పు రాకుండానే ఎలా అనుమతులు ఇస్తారంటూ ప్రజలు చెప్తున్నా... ఈ విషయం అధికారులకు తెలిసినా కానీ అనధికారికంగా గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణ పనులు చేయిస్తున్నారు.

## - తూతూ మంత్రంగా నోటీసులు

'సార్... కొత్తగూడెం మున్సిపాలిటీలోని సంజీవని చిట్‌ఫండ్ బిల్డింగ్ పనులు జరుగుతున్నాయి...ఆపండి అంటూ ఎవరైనా అధికారులపై ఒత్తిడి చేస్తే వెంటనే నోటీసులు ఇస్తున్నారు... ఇది జరిగి రెండు మూడు రోజులు కాకముందే సదరు అధికారుల నోటీసులను లెక్క చేయకుండా యజమానులు భవన నిర్మాణ పనులు చేయిస్తున్నారు. అధికారులు నోటీసులు ఇస్తే... సరైన యాక్షన్ తీసుకుంటే సదరు వ్యక్తులు ఎందుకు పనులు ఆపివేయరు... అదే పేదలకు నోటీసులు ఇస్తే... ఒకటికి రెండు సార్లు అధికారులు చూట్టూ తిరిగి ఆ పనులు ఆగేంత వరకు తిరిగే అధికారులు... ఆ ఏముందిలే నోటీసులు ఇచ్చాం కదా... వాళ్లే పనులు ఆపేస్తారులే మనం ఎందుకు వెళ్లాలి అనుకుంటున్నారో ఏమో కానీ బహుళ అంతస్తుల నిర్మాణ పనులకు మాత్రం ఎవరూ నో అని చెప్పడం లేదు. అధికారులు నోటీసులు ఇవ్వడం.. మరలా వారు నిర్మాణ పనులు చేపట్టడం... ఇదంతా షరా మామూలే అవుతోందంటూ ప్రజలు చెప్పకనే చెప్తున్నారు.

## ప్లానింగ్ అధికారి చేతిలో కీలు బొమ్మగా మున్సిపల్ అధికారి

సంజీవని చిట్‌పండ్ భవన నిర్మాణ విషయంలో కొత్తగూడెం మున్సిపాలిటీలోని టీపీవో చేతిలో ఉన్నతాధికారి, అధికారులు కీలు బొమ్మలుగా మారారనే ఆరోపణలు ప్రజల నుంచి గుప్పుగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే ప్లానింగ్ అధికారి చెప్పిన మాటలు విని అధికారులు ఎవరూ ఆ దిక్కు చూడటానికి కూడా పోవడం లేదు. పత్రికల్లో కథనాలు వస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అసలు అధికారులు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ పనిచేస్తున్నారా లేదా ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారి మాటలకు తలొగ్గుతున్నారా... అసలు అధికారులు సర్కార్ కొలువును ఎందుకు చేపట్టారు... లంచం తీసుకుంటూ ప్రభుత్వ ఖజానాగా గండి కొట్టడానికా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అప్పనంగా వచ్చే సొమ్ము కోసం ఆశపడే అధికారులు ఉన్నంత కాలం ప్రభుత్వ ఖజానాకు భారీగానే గండి పడుతుందంటూ ప్రజలు చెప్తున్నారు. లక్షల్లో ముడుపులు తీసుకోవడం వల్లనే సంజీవని చిట్‌పండ్ భవనం నిర్మాణాన్ని ఆపలేకపోతున్నారంటూ అధికారుల తీరును ప్రజలు దుయ్యబడుతున్నారు.



## - ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు ఎలా ఇచ్చారు.?

కొత్తగూడెం మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలు, అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా జరుగుతుంటే అసలు ఉత్తమ మున్సిపాలిటీగా ఎలా అవార్డు వచ్చిందంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగంలో అవార్డు వచ్చింది.. గూడెం మరింత అభివృద్ధి చెందుతోందని, మరింత కృషి చేస్తామని అధికారులు చెప్తుంటే తమకు నవ్వేస్తోందని, అభివృద్ధి అంటూ తమ జేబుల్లో లక్షల్లో నింపుకుంటే అది అభివృద్ధి అయిపోదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలో ఉన్న ఉన్నతాధికారి నుంచి కిందిస్థాయిసిబ్బంది వరకు అందరికీ ముడుపులు ఇచ్చి మేనేజ్ చేయడం వల్లనే సంజీవని భవన నిర్మాణ పనులు ఆగకుండా జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. అవార్డు వచ్చింది తమపై మరింత బాధ్యత పెరిగిందని చెప్పే అధికారులకు అక్రమ నిర్మానాలను ఆపివేయాలనే యోచన లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## యాక్షన్ తీసుకుంటాం... అని చెప్పడం తప్ప ఆచరణ శూన్యమే.

ఎన్నిసార్లు అధికారులను సంప్రదించి సంజీవని భవన నిర్మాణం గురించి చెప్పినా సరే.. ఒకే... మేం యాక్షన్ తీసుకుంటాం... తప్పకుండా పనులు ఆపివేస్తామంటూ మున్సిపల్ అధికారులు చెప్తున్నారే తప్ప ఎలాంటి యాక్షన్ తీసుకోవడం లేదు. 'వార్తా' దినపత్రికలో ఈ నెల 15వ తేదీన ప్రచురితమైన "అక్రమ కట్టడాల్లో ప్రభాకర హస్తం" అనే కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. వెంటనే ఈ నెల 16వ తేదీన యాక్షన్ తీసుకున్నారు. నోటీసులు జారీ చేశారు. అయితే 16వ తేదీన పనులు ఆపివేయాలని నోటీసు ఇస్తే సరిగ్గా వారం రోజుల్లో మరలా పనులు ప్రారంభించడం వెనుక ఆంతర్యమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంటే అధికారులు పనులు ఆపివేయాలని నోటీసులు ఇచ్చారా... లేదా వారం తర్వాత మీరు పనులు చేసుకోండని నోటీసులు ఇచ్చారా.. అంటూ అధికారుల తీరును ఎండగడుతున్నారు. అయితే మున్సిపల్ అధికారుల వివరణ కోరడానికి ఫోన్ చేయగా... హలో.. చెప్పండి... మనమేం చేస్తాం... సంజీవని భవనం గురించి నాకు సరిగ్గా తెలియదు.. మీరే చెప్పాలి... సరే నండి యాక్షన్ తీసుకుంటాం... అంటూ చెప్తున్న తీరును చూస్తుంటే సదరు అధికారికి మున్సిపాలిటీలో ఏం జరిగినా తనకు సంబంధం లేదంటూ ఆయన మాట్లాడుతున్న విధానాన్ని బట్టి అర్థమవుతోందని పలువురు చెప్తున్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని వి.పి.సింగ్ జయంతి వేడుకలు

కార్పొరేషన్, జూన్ 25 ప్రభాతవార్త

మాజీ ప్రధానమంత్రి విశ్వనాధ్ ప్రతాప్ సింగ్ 92వ జయంతి వేడుకలను ఇక్కడి బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనార్టి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘన నిర్వహించారు. సంఘం కార్యాలయంలో వి.పి.సింగ్ చిత్రపటానికి సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు, నాయకులు గుంతేటి వీరభద్రం, ముల్కా సురేష్ పూలమాలలువేసి నివాళులు అర్పించారు.అనంతరంవారు మాట్లాడుతూ బలహీనవర్గాలు అందరూ వి.పి.సింగ్‌ను స్మరించుకోవాల్సి న సమయం మన్నారు. మండల కమిషన్ సిఫార్సులు అమలుచేసి బలహీనవర్గాల హృదాయాల్లో చిరస్థాయి ముద్ర వేసుకున్న వ్యక్తి సింగ్ అన్నారు. ప్రధాన మంత్రి పదవి ఊడుతుందని తెలిసినా మండల కమిషన్



సిఫార్సులు 27 శాతం బిసిలకు రిజర్వేషన్ ఇచ్చిన ఘనత వి.పి.సింగ్ ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. కాన్షీరామ్ ప్రతిపాదించిన మూడు డిమాండ్లను అమలుచేసిన వ్యక్తి సింగ్ అన్నారు. కాన్షీరామ్ ప్రతిపాదనల్లో ఒకటి ఎన్‌కె అధ్వానీ రథయాత్రను అడ్డుకోవడం, బిఆర్ అంబేద్కర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని, మండల కమిషన్ సిఫార్సులను అమలు చేయడం వంటి డిమాండ్లను ఆమోదించిన గొప్ప



రాజకీయ నాయకుడు వి..పి.సింగ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు పెరుగు వెంకటరమణ, ఎస్,కె,మస్తాన్, దాసరి శ్రీనివాసరావు, దొడ్డా శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్, ఐ.నరసింహారావు, బోడా శరత్‌నాయక్, తరుణ్‌నాయక్, హరీష్, గుణమాల అంజి, అమరపూడి పీటర్, నరసింహారావు స్వామి,పోగు పీటర్‌బాబు,నల్లమోతు రవి పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి రూ. 50 కోట్లు

**అభివృద్ధి పనులు మంజూరు చేస్తూ**

**ఆదేశాలిచ్చిన ప్రభుత్వం**

**సత్తుపల్లిలో నర్సింగ్, పాలిటెక్నిక్**

**కళాశాలలు మంజూరు చేయండి**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర**

సత్తుపల్లి,జూన్ 25, ప్రభాతవార్త:



సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి ఎట్టకేలకు నియోజకవర్గ అభివృద్ధికి రూ. 50 కోట్ల విలువైన పనులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. గతంలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని పాలించిన పెద్దలు చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తాను కూడా అదే దిశగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే తపనతో సీఎం కేసీఆర్ దృష్టికి వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు ఇవ్వడంతో సీఎం ఏసీఆర్ సానుకూలంగా స్పందించి రూ. 50 కోట్లు విలువైన 817 పనులకు గాను అనుమతులిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకర్గంలోని ఐదు మండలాలకు మంజూరు చేసిన పనులను వివరించారు. వివరాలు... సత్తుపల్లి మండలంలో 122 పనులకు గాను రూ. 9 కోట్ల 50 లక్షలు,పెనుబల్లి మండలంలోని 203 పనులకు రూ. 10 కోట్ల 86 లక్షలు, వేంసూరు మండలంలో 150 పనులకు గాను రూ. 7 కోట్ల 73 లక్షలు, కల్లూరు మండలంలో 218 పనులకు గాను రూ. 12 కోట్ల 77 లక్షలు, తల్లాడ మండలంలో 116 పనులకు గాను రూ. 5 కోట్ల 80 లక్షలు, అదే విధంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో 6 పనులకు రూ. 1 కోటి 85 లక్షలు నియోజకవర్గంలోని 5 మండలాల్లో మొత్తం రూ. 50 కోట్లతో 817 పనులకు గాను ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు అదే విధంగా నియోజవకర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నీలాద్రి ఆలయ నిర్మాణానికి రూ. 50లక్షలు, మండలంలోని తాళ్లమడలో మరో దేవాలయ నిర్మాణానికి రూ. 35 లక్షలు మొత్తం ఎండోమెంట్ నుండి రూ. 85 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అదే విధంగా మండలంలో రూ.2 కోట్ల 40 లక్షలతో పాకలగూడెం నుండి గట్టుబజార్ కాలువ మీదుగా, వైకుంఠ దామం, బేతుపల్లి గ్రామానికి లింక్ రోడ్డు నిర్మాణానికి రూ 2 కోట్ల 40 లక్షలు, తుమ్మూరు గ్రామం నుండి వయా నల్ల కాలువ మీదుగా నారాయణపురానికి రూ. 1 కోటి 20 లక్షలతో బీటి రోడ్డు, అదే విధంగా కల్లూరు మండలం చెన్నూరు నుండి రావితంపాడు మీదుగా వెన్నవల్లి వరకు రూ. 2 కోట్ల 75 లక్షలతో మెటల్ రోడ్డు, అలాగే కల్లూరు లో లెవల్ పెద్ద కాలువకు రూ. 50 లక్షలు, శాంతి నగర్ ఎస్టీ, ఎ స్సీ కాలువకు రూ. 27 లక్షల 50 వేలు,వేంసూరు మండలంలో కుంచపర్తి, అంకమ్మతల్లి దేవాలయం క్రాస్ రోడ్డు వరకు రూ. 1 కోటి 10 లక్షలతో రోడ్డు నిర్మాణం, తల్లాడ మండలంలో లోలెవల్ కాజ్‌వే వెంకన్నపేట నుండి నూతన్ కల్లు రోడ్డుకు రూ. 40 లక్షకు, ఇదే మండలంలోని లోలెవల్ కాజ్‌వేకు రామనుజపురం రోడ్డుకు రూ.35 లక్షలతో పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా సీఎం సహకారంతో గత రెండు రోజుల క్రితం ఈ అభివృద్ధి పనులకు ప్రభుత్వ అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసిందని ఎమ్మెల్యే సండ్ర తెలిపారు.

**నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు మంజూరు చేయండి :**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు పూర్తి కావొచ్చాచయని, పెనుబల్లిలో 50 పడకలు, కల్లూరులో హాస్పిటలలో భవన నిర్మాణాలు పూర్తి కావొచ్చాయని, ఈ ప్రాంతంలో నిర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే పాలిటెక్నికల్ కళాశాలను కూడా మంజూరు చేయాలని, జూనియర్ కళాశాల కూడా అవసరం ఉన్నప్పటికీ రాజ్యసభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి తన సొంత గ్రామమైన వేంసూరు మండలం, కందుకూరులో కళాశాల నిర్మిస్తున్నారని, ఈ కళాశాలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. వీటికి కూడా త్వరలో అనుమతులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే సండ్ర ఆశాభావం వ్యక్తం చేశారు. నియో జకవర్గంలో సత్తుపల్లి, పె నుబల్లి, వేంసూరు, కల్లూరు గ్రామాలలో నూతనంగా షాదీఖానా భవనాలు మంజూరయ్యాయని, వీటిని వచ్చే నెలలో శంకుస్థాపన చేయడానికి హోం శాఖ మంత్రి మహ్మద్‌అలీ రానున్నారని తెలిపారు. అదే విధంగా క్రైస్తవులకు నూతన భవనం నిర్మాణం, అంబేద్కర భవన నిర్మాణానికి పురపాలకశాఖ మాత్యులు కేటీఆర్‌ను భూమి పూజ చేయడానికి ఆహ్వానించారమని, అలాగే పంచాయతీ రాజ్ శాఖ నుండి 12 రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, పంచాయతీశాఖ మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు, నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖ నుండి పనులు జరుగుతున్నాయని ఆర్ అండ్ బి శాఖ మంత్రి వేముల ప్రసాద్‌రెడ్డిని ఆహ్వానించామని, వీరితో పాటు ఆరోగ్య శాఖమంత్రి హరీశ్‌రావును మెరియు పైన తెలిపిన మంత్రులు వచ్చేనెల 15 లోపు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, సత్తుపల్లి,పెనుబల్లి ఎంపీపీలు దొడ్డా హైమావతి, లక్కినేని అలేఖ్య, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీలు కె. రామారావు, ఎం. సుమలత, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, వీరపనేని రాధిక బాబి, అనీల్, రఘు, యూత్ అధ్యక్షులు వల్లభవనేని పవణ్ తదితరులు పాల్గొన్నారు.




## గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త



మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయుడు కె. నరసింహారావు (57) ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. ఈయన చింతకానిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. నరసింహారావు పార్థీవదేహాన్ని సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు రంగారావు, డిసిఎంఎస్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ నామా రాధమ్మతో పాటు పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## విచక్షణ లేని సర్పంచ్‌ను విధుల నుండి తొలగించాలి

**-బీఎస్‌పీ నాయకుడు ప్రసాద్‌దొరపై దాడిని ఖండించిన బీఎస్పీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అశ్వారావుపేట నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మడకం ప్రసాద్‌దొరపై బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ విచక్షణ లేకుండా దాడి చేయడాన్ని దుమ్ముగూడెం మండల బీఎస్పీ నర్సాపురం సెక్టార్ అధ్యక్షుడు కనుకు సాగర్ ఖండించారు. విచక్షణ లేకుండా దాడి చేసిన సర్పంచ్‌ను విధుల నుండి తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నర్సాపురం గ్రామంలో బీఎస్పీ సెక్టార్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కనుకు సాగర్ మాట్లాడుతూ .. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో దాడులు పెరిగిపోయాయని, దాడులను ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. దాడి చేసిన సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ పొడుతూరి రవీంద్రప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పెద్దబండిరేవు గ్రామంలో శనివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన సోయం రాజమ్మ కుటుంబాన్ని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ పలువురు పొంగులేటి వర్గీయులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, దుస్తులను జడ్పీటీసీ తెల్లం సీతమ్మ చేతులమీదుగా అందించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డా.తెల్లం వెంకట్రావు ఆర్థిక సహాయంతో బాధిత కుటుంబాలకు వంట సామాగ్రి నిత్యావసర సరుకులను అందిస్తున్నట్లు బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని జడ్పీటీసీ తెల్లం సీతమ్మ వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తోట రమేష్, శ్రీధర్, వెంకన్నరాజు, కొమ్ము రంజిత్, భూపతి, ముత్యాలు, చింతం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.




## బీసీ రుణాల అర్హుల ఎంపిక

-రెండు రోజుల్లో సర్వే పూర్తి

పినపాక,జూన్25,(ప్రభాతవార్త):



రాష్ట్రప్రభుత్వం బీసీలకు లక్ష రూపాయలు రుణ సాయం ప్రకటించిన నేపథ్యంలో మండలంలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల సర్వే కార్యక్రమం ఆదివారం ఎంపీడీఓ చంద్రశేఖర్ నిర్వహించారు.సర్వేలో భాగంగా దుగినేపల్లి గ్రామంలో దరఖాస్తుదారుల ఇండ్లకువెళ్ళి దరఖాస్తు దారుల వివరాలు స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండురోజుల్లో దరఖాస్తుదారులందరినీ కలుస్తామని అర్హులను కులవృత్తుల ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. సర్వేలో ఆయనవెంట రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మణుగూరు రూరల్,జూన్ 25 (ప్రభాతవార్త):



ముదిరాజ్ సామాజిక వర్గం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం మణుగూరు మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ చౌరస్తాలో దగ్ధం చేశారు. తొలుత అంబేద్కర్ సెంటర్ కూడలిలో జర్నలిస్ట్ అజయ్ ముదిరాజ్‌ను కులం పేరుతో దుర్భాషలాడినందుకు నిరసిస్తూ ప్రధాన రహదారిపై సంఘ నాయకులు బైఠాయించి..కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 65లక్షల మంది ముదిరాజులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని,కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మణుగూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షులు కురం శ్రీనివాస్,రవి, రమేష్,శ్రీను,నాగన్న,అక్కి నరసింహారావు,సాంబశివరావు సంఘం,యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులను సంబంధంలేని గొడవలపై అరెస్ట్‌చేయడం బాధాకరం

అశ్వాపురం,జూన్25,(ప్రభాతవార్త):



తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాష్,నాయకుడు తుళ్ళూరి రమేష్‌లపై అక్రమకేసులు బనాయించి అరెస్ట్‌చేయడం బాధాకరమని అశ్వాపురం ఎంపీటీసీ తుళ్ళూరి గంగాభవాని అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సంబంధంలేని గొడవలలో తెలుగుదేశం నాయకులను ఇరికించి,పార్టీపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా అక్రమ అరెస్టులకు పోలీసులు వారెంట్లు తీసుకొని రావడం బాధాకరమని, వారిపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఎత్తివేయాలని, లేని యెడల రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని అన్నారు.

# ఏజెన్సీల్లో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు

-లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు నూతన కమిటీ ప్రమాణస్వీకారం




మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25: ఏజెన్సీలోని మారుమూల గ్రామాల్లో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు



పట్టణంలోని మౌనికా ఫంక్షన్ హాల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు 2023-24 నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతంలో లయన్స్ సేవలు 28 సంవత్సరాలుగా చార్టర్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు నేతృత్వంలో ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు చేరువ అయ్యారన్నారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన కమిటీ ఈ సంవత్సరం మరిన్ని సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. తొలుత లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు నూతన అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రటరీ ఎస్‌కే మీరాహుస్సేన్, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, నాగేశ్వరీ దంపతులకు షష్టి పూర్తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ గవర్నర్లు కాపా మురళీకృష్ణ, దార కృష్ణారావు, ప్రోగ్రాం ఛైర్ పర్సన్ రాజుల రమేష్‌కుమార్, కే.చంద్రమోహన్, దండా రాధాకృష్ణ, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, దోసపాటి వెంకటేశ్వరరావు, బేతంచర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, బొలిశెట్టి ఆనందభాస్కర్, తారా ప్రసాద్, వన్నం కృష్ణమోహన్, పీవీ చారి, గాజుల శ్రీనివాసరావు, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ బి.శ్రీనివాస్, దుగ్గి సతీష్ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఇంటింటికి బీజేపీ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:



మణుగూరు మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9 యేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి డోర్ స్టిక్కర్, కరపత్రాలు పంపిణీ చేస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, కుంజా రామకృష్ణ, పల్లపు కిషోర్‌బాబు, భిక్షపతి, మురళీ మోహన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన బీజేపీ నాయకులు

అశ్వాపురం,జూన్25,(ప్రభాతవార్త):



దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పార్టీ మండల కమిటీ ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మల్లెలమడుగులోని ఇంటింటికి తిరిగి తొమ్మిది దేండ్లలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో సాధించిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమా లను ప్రజలకు వివరించారు.దేశంలోని అన్నివర్గాల ప్రజలకు అమలుచేస్తున్న సంక్షేమపథకాలను తెలియజేసే కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి,మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, ఉపాధ్యక్షులు పాటి వెంకటరెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు, బూత్ అధ్యక్షులు పసునూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలి

-సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:



పోడు సాగుదారు లందరికి పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30 నుండి పోడు సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలన్నారు. అర్హులైన పోడు సాగుదారులకు పట్టాలు అందకపోతే ప్రజాపోరు తప్పదన్నారు. పట్టాల పంపిణీలో పక్షపాత ధోరణి ప్రదర్శిస్తే ప్రజాప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. నిరుపేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం, రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. సీతారామా నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలన్నారు. తొలుత మతం, మతతత్వంపై సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు తరగతులు బోధించారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు నెల్లూరి నాగేశ్వరరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. గద్దల శ్రీనివాసరావు, పాయం నర్సింహారావు, టీవీఎంవీ ప్రసాద్, సత్రపల్లి సాంబశివరావు, ఉప్పుతల నర్సింహారావు, మడి నర్సింహారావు, తోట పద్మ, పిట్టల నాగమణి, వైనాల నాగలక్ష్మీ, ముల్కల ఉత్తమ్, రాజు పాల్గొన్నారు.

# ఇల్లు కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**విలేకరుల సమావేశంలో**

**బాధితుడు వడ్లమూడి**

**నరేంద్రబాబు ఆవేదన**

*ఖమ్మం, జన్ 25, ప్రభాతవార్త:*




ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇల్లు కట్టుకొని గత ఐదు సంవత్సరాల నుంచి భార్యా పిల్లలతో నివశిస్తున్న మా ఇంటిని కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు వడ్లమూడి నరేంద్రబాబు కోరారు. ఆదివారం ఖమ్మ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తప్పుడు ధృవపత్రాలతో వచ్చి ధౌర్జన్యంగా ఇల్లు కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. లారీ డ్రైవర్ గా పనిచేస్తూ కూడగట్టిన డబ్బులతో పదిమల వెంకటేశ్వర్లు, గద్దె భాస్కరాచారి వద్ద 2014లో ఖానాపురం హవేలి సర్వేనెంబర్ 152, 157 లలో 338 గజాల ఇంటి స్థలాన్ని రూ. 3.73 లక్షలకు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇంటి పన్ను కట్టుకుంటూ నివశిస్తున్నామన్నారు. నేను ఇంట్లో లేని సమయంలో గౌరిశెట్టి గోవర్ధన్, మర్రి మంగమ్మ,మర్రి వీరస్వామి, పెద్ది ధనుంజయ్య, సుతారి మేస్త్రి శ్రీను, మరికొంత మంది వ్యక్తులు ఖమ్మం అర్బన్ పోలీసులు జేసీబీతో వచ్చి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ధౌర్జన్యంగా ప్రహరీ గోడను, ఇంట్లో సామాన్లు తీసివేయకుండానే ఇంటిని నిర్ధాక్షణ్యంగా కూల్చివేసి నా కుటుంబాన్ని రోడ్డున పడేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు స్పందించి మా వద్ద ఉన్న ధృవపత్రాలను పరిశీలించి ఇల్లు కూల్చివేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో వడ్లమూడి నాగేశ్వరారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీని తలపిస్తున్న ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ పాలన

**- బిజెపి రాష్ట్ర అధికార**

**ప్రతినిధి రాణిరుద్రమ**

*ప్రభాతవార్త- హన్మకొండ:*




తెలంగాణరాష్ట్రంలో ఇందిరాగాంధీ కాలం నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్న ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పాలన కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ్మ అన్నారు. ఎమర్జెన్సీ దినోత్సవం సందర్భంగా ఎమర్జెన్సీ కాలంలో జైలు పాలైన వారిని రాణిరుద్రమ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ఇందిరాగాంధీ జూన్ 25న దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ దేగా ప్రకటించింది. నెహ్రూ కుమార్తె కావడం వల్ల యాదృచ్ఛికంగా ఆమెకు ప్రధాని పదవి వచ్చింది. ఇందిరాగాంధ్ర ఎన్నిక చెల్లదు అని ఆనాడు అలహాబాద్ కోర్టు తీర్పు చెప్పింది. అందుకు విరుద్ధంగా ఎమర్జెన్సీని ప్రకటించింది. ఇండియా అంటేనే ఇందిరా అన్నట్టు ఉండాలి అన్నట్లుగా నాడు ఇందిరాగాంధీ వ్యవహరించారన్నారు. నిరంకుశ పాలన సాగిస్తున్న కాంగ్రెస్‌ను ఆనాడు ప్రజలు ఓడగొట్టారు. ఆనాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన పార్టీ బిజెపి. ఆ తరువాత తెలంగాణ ఉద్యమం కోసం సుష్మాస్వరాజ్‌లాంటి ఎంతో మంది బిజెపి నేతలు పోరాడారన్నారు. నేటి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ పాలన ఇందిరాగాంధీ కాలం నాటి ఎమర్జెన్సీని తలప్పిసునందన్నారు. తెలంగాణలో ఎమర్జెన్సీ పాలన సాగుతోందన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసి ఎంతో మంంది ప్రాణాలు అర్పించారని, ఉద్యమకారులు, ప్రశ్నించే వాళ్లను అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తెలంగాణ కట్టేట్యాక్ కంటే ఒక పైసా ఎక్కువొచ్చినా తన పదవిని ఎడమకాలి చెప్పులా వదిలేస్తానని మంత్రి కేటిఆర్ వరంగల్‌లో చెప్పారు. ఆ రోజున రాష్ట్రం నుండి 1.64వేల కోట్లు ట్యాక్స్ కడితే కేంద్రం 1.70 వేల కోట్లు తిరిగి ఇచ్చిందన్నారు. కాజిపేట రైల్వే ఓవర్ హోలింగ్ ఫ్యాక్టరీ కోసం బిజెపిని బధనం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 3 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ ద్వారా రైల్వే అధికారులకు లేఖ పంపించింది. కాజీపేట అభివృద్ధి పట్ల ఎవరికి చిత్తశుద్ధి ఉందో ప్రజలు గమనించాలన్నారు.

# సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**-బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**

*ప్రభాతవార్త-హన్మకొండ*



సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నదని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి మరియు పేద, బడుగు బలహీన వర్గాల కొరకు ప్రవేశ పెట్టిన పథకాలను ఇంటింటికీ బిజెపి కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 31వ డివిజన్ అధ్యక్షులు వేణు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్, కోతుల వాడ, సుర్జిత్ నగర్‌లో నిర్వహించిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కడవేరు శ్రీనివాస్, నర్మెట్ట శ్రీనివాస్, డా.బండి సదానందం, నిఖిల్ చోప్రా తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణ అందరి బాధ్యత

**-గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్**

*రాయపర్తి, జూన్ 25, ప్రభాతవార్త*



గో సంరక్షణ మన అందరి బాధ్యత అని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్‌అగర్వాల్ అన్నారు. మండలంలోని బాలాజీ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బిల్ నాయక్ తండాలో ఆదివారం శివశక్తి గోశాల ఆధ్వర్యంలో 10 మంది రైతులకు లేగ దూడలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనంతో గోవులు మమేకమై ఉన్నాయని అన్నారు.గోవులను పూజించినట్లయితే సకల శుభాలు కలుగుతాయని అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం 5 ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను గో రక్షకులకు కేటాయించాలని అన్నారు.రాష్ట్రంలో పశుగ్రసం నీటి కొరత తీవ్రంగా ఉన్నందున గోశాలలకు ఉచితంగా పశుగ్రాసం నీరు అందించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోశాల సూపర్డెంట్ దుర్గం రోజా, గోశాల ప్రతినిధులు లౌడియా మాంజ, సర్పంచ్ బానోతు కౌసల్యహనుమా, లకావత్ భాస్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ధరఖాస్తు చేసుకున్న ప్రతీ పోడుసాగుదారుడికి పట్టాలు ఇవ్వాలి

*జూలూరుపాడు, జూన్ 25 - ప్రభాతవార్త:*





ధరఖాస్తు చేసుకున్న ప్రతీ పోడు సాగుదారుడికి పట్టాలు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్య డిమాండ్ చేశారు. ధరఖాస్తు చేసుకున్న పోడు సాగు చేసుకుంటున్న ప్రతీ పోడు వ్యవసాయదారుడికి పోడు పట్టాలు ఇవ్వాలని ఆదివారం సీపీఎం పార్టీ ఆఫీస్‌లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్నో లక్షల గిరిజన కుటుంబాలు అడవని నమ్ముకొని పోడు భూములను వ్యవసాయం చేసుకుంటున్నారని, వారికి కూడా హక్కు పత్రం గత ఎన్నో సంవత్సరకాంగా ఈ పాలక ప్రభుత్వాలు పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని నమ్మబలికి ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ఫారెస్టు అధికారులతో అనేక దాడులు చేయిస్తూ గిరిజన రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇస్తామని అనేకమైన వాగ్దానాలు చేసి రోజులు గడుస్తున్నా ఇవ్వకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇస్తామనడం స్వాగతిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎన్ని కుటుంబాలు ఇళ్లు లేక ఇబ్బంది పడుతున్నాయో వారందరికీ ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అన్నవరపు కనకయ్య, యాస నరేష్, ఈశ్వర్ నాయక్, చందర్, గార్లపాటి వెంకట్, గడిదేశి కనకరత్నం, శ్రీను, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురంలో అభిషేకాలు,పూజలు

**సాంప్రదాయబద్ధంగా బోనాల వేడుక**

**పాల్గొన్న జిల్లా నాయకులు మూడ్ కృష్ణప్రసాద్ నాయక్**

*కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో భక్తులు, గ్రామస్తులు ఆదివారం అభిషేకాలు,పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. గ్రామంలో బొడ్రాయి,రామాలయం,గణేష్ సరస్వతిదేవి, ముత్యాలమ్మ ఆలయంలను ప్రతిష్టించి 16 రోజులు కావడంతో ఆయా కార్యక్రమాలను నిర్వహించారు. వేదపండితులు,సర్పంచ్ మూడ్ దుర్గాజ్యోతి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, పండితాపురం, కొమ్మినేపల్లి,కొండాయిగూడెం గ్రామాల భక్తులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటి సభ్యులు,నిర్మాణ కమిటి సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.






## ఆలయ నిర్మాణానికి ఎడవల్లి ఆర్థిక సాయం

*పాల్వంచ, జూన్ 25 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలంలోని దంతెలబోర ఎస్సి కాలనీలో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.10 వేలు గ్రామ పెద్దలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అందజేశారు. గ్రామాల్లోని ప్రజలు ఆర్థికంగా, ఆరోగ్యంగా బాగుండాలని, ప్రతీ గ్రామంలో గ్రామ దేవతలను నెలకొల్పి పూజించడం ఎప్పటి నుండో వస్తున్న ఆచారం అని, అలా గ్రామ దేవతలను పూజించడం ద్వారా ఆ దేవతలు తమని చల్లగా చూస్తారని నమ్మకంతో చేసేటటువంటి మహోత్తర కార్యక్రమానికి తనవంతు సహాయంగా రూ.10 వేలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దల రమేష్, బూసిపాక బజార్, సిద్దల వెంకటేశ్వర్లు, బండ్ల బిక్షం, సిద్దిల పెరమయ్య, సిద్దల బుల్లయ్య పాల్గొన్నారు.

## మార్క్సిజం అంటే సైన్స్, శాస్త్రీయ భావజాల వ్యాప్తికి కృషి చేద్దాం

**- మతోన్మాదాన్ని పారద్రోలుదాం : రేపాకుల శ్రీనివాస్**

*చంద్రుగొండ, జూన్ 25 - ప్రభాతవార్త:*




దోపిడీ, మతతత్వానికి వ్యతిఏకంగా రాజీలేని పోరాటాలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు మండల కేంద్రంలోని అయ్యన్నపాలెం లక్ష్యా గార్డెన్స్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మతం, మతోన్మాదం క్లాస్ ఆయన బోధించారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగ ధ్వంసానికి పాల్పడుతుందని విమర్శించారు. మార్క్సిజం అంటే సైన్స్ అని, మార్క్సిజం శాస్త్రీయ అవగాహనను కల్పిస్తుందని, మతం పేరుతో చేసే రాజకీయాలను అడ్డుకుటుందని, వర్గ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడే చైతన్యం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శ్రీధర్, ఐలూరు రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*జూలూరుపాడు, జూన్ 25 - ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ ఎదురుగా చోటు చేసుకుంది. వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఎర్రగోపుల పార్థసారథి అలియాస్ నాని (30) బైక్‌పై వస్తుండగా ఎదురుగా ఎద్దు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి తగలడంతో రోడ్డుపై పడ్డాడు. తలకు తీవ్రంగా గాయం కావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# 11వ వేతన ఒప్పందంలో బీఎంఎస్ కీలకపాత్ర

**- సింగరేణి గుర్తింపు ఎన్నికలను అడ్డుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం**

**- లాభాల వాటా బోనస్ వెంటనే చెల్లించాలి : మాధవ్ నాయక్**



*కొత్తగూడెం, జూన్ 25 - ప్రభాతవార్త:*

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఏబీకేఎంఎస్ బీఎంఎస్ ఆధ్వర్యంలో జేకేవోసీ ఇల్లెందు ఏరియా గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ సభ్యుడు పి.మాధవ్‌నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. 11వ వేతన ఒప్పందం చారిత్రాత్మకమైందని, 19 శాతం ఎంజీబీ 25 శాతం అలవెన్సులపై పెరుగుదల సాధించడంలో బీఎంఎస్ కీలకపాత్ర పోషించిందని పేర్కొన్నారు. అదే విధంగా కొతనత జీతాలు జూన్ నెల నుంచి అమలుకై కొత్తకాపు లక్ష్మారెడ్డి, కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి ప్రహల్లాద్ జోషితో మాట్లాడి త్వరగా అమలు చేయడానికి తీసుకొచ్చిన ఒత్తిడి కారణంగా ఈ నెలలో కోల్ ఇండియా వ్యాప్తంగా అమలు అవుతుందన్నారు. సింగరేణి యాజమాననయం జూన్ నెల నుంచి కొత్త జీతాలు అమలు చేయాలని బీఎంఎస్ ఒత్తిడి మేరకు చేస్తున్నారని అన్నారు. సింగరేణి లాభాల్లో కార్మికుల వాటా బోనస్ ఈ నెలతోనే జీతంతోనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని సింగరేణిని మరో ఆర్టీసీ సంస్థలాగా తయారు చేయాలని కుట్రలు చేస్తుందని పేర్కొన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కాలపరిమితి ముగిసి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ప్రభుత్వం సింగరేణి యాజమాన్యాన్ని గుప్పెట్లో పెట్టుకొని ఎన్నికలు నిర్వహించకుండా కావాలని కాలయాపన చేయడం కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సింగరేణిలో ఎన్నికలు జరిగితే రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలపై కార్మికుల్లో పెద్దఎత్తున చర్చ జరిగి అసలు బండారం బయటపడుతుందని భయంతో ఎన్నికల్ని శతవిధాలా కష్టపడి ఆపుతుందన్నారు. ఒకవేళ ఎన్నికలు జరిగితే సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రూ.21,500 కోట్లు బకాయి వడ్డీతో కలిపితే రూ.25 వేల కోట్లపై చర్చ సీఎం కేసీఆర్ హామీలు సొంతింటి పథకం, అంతర్గత డిపార్ట్‌మెంట్‌లలో, బొగ్గగనుల్లో చేస్తున్న ప్రైవేటీకరణ, బొగ్గగని వేలం పాటలో పాల్గొనకుండా కృత్రిమ ఉద్యమం అంటూ కార్మికులను పట్టిస్తున్న తప్పుదోవపై విస్త్రత చర్చలు జరిగే అవకాశం ఉందని, కాబట్టి ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయని సైదులు, మాధవరెడినద, రాజశేఖర్, నాగేశ్వరరావు, రాము, వెంకటేశ్వర్లు, శివ, పరంజ్యోతి, రాము తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం ఆశ్రమ పాఠశాలకు డ్యూటీ టీచర్ లేడా...

**-వసతిగృహంలో కొరవడిన పర్యవేక్షణ**

**-విద్యార్థుల భవిష్యత్ అంధకారమేనా**

*ములకలపల్లి,జూన్ 25 ప్రభాతవార్త :*




24 గంటలూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఇక్కడి వార్డెన్‌తో పాటు డ్యూటీ టీచర్‌కు లేదా అని పలువురు వసతిగృహం పనితీరుపై ప్రశ్నిస్తున్నారు. వసతిగృహంలో విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ నేర్పించే వార్డెన్ ఉండాల్సిన అవసరం ఉంది. అయితే వీటితో పాటు ఆ విద్యార్థులకు చదువు చెప్పే బాధ్యత కూడా డ్యూటీ టీచర్‌కు ఉంటుంది. సెలవు రోజుల్లో వసతిగృహంలో కూడా విద్యార్థుల పర్యవేక్షణ బాధ్యతను వార్డెన్‌తో పాటు డ్యూటీ టీచర్ చూడాల్సి ఉన్నప్పటికీ అది జరగడంలేదని కమలాపురంలోని ఆశ్రమ వసతిగృహం విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలే కొత్తగా విద్యాసంవత్సరం ప్రారంభంకావడంతో పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత గురువులపై ఉన్నప్పటికీ వచ్చిన వారికి కనీసం మౌలిక సౌకర్యాలు అందుతున్నాయా...లేదా అనేది కూడా పట్టకుండా వార్డెన్, డ్యూటీ నిర్వహించాల్సిన టీచర్ లేకపోవడంతో ఇక్కడి వసతిగృహం విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అటుగా వెళ్లిన 'ప్రభాతవార్త' ప్రతినిధికి అక్కడ వార్డెన్, డ్యూటీ టీచర్ లేకపోవడం




తారసపడటంతో విద్యార్థులను అడగ్గా వార్డెన్ లంచ్ తర్వాత వెళ్లారని చెప్పి తమకు ఇక్కడ చూసుకునేందుకు ఎవరూ లేరని, వాచ్‌మెన్ మాత్రమే ఉన్నాడని తెలపడంతో ఈ విషయాన్ని వార్డెన్ సుక్యకు ఫోన్ చేసి అడగ్గా మధ్యాహ్నం వరకు వసతిగృహంలో ఉన్నానని, తన బంధువుల దశదిన కర్మల కార్యక్రమం ఉంటే బయటకు వచ్చానని సమాధానమిచ్చారు. అయితే డ్యూటీ టీచర్ ఉండాలని అడగ్గా ప్రస్తుతం ఎవరూ లేరని, కొత్తగా విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో అలాంటి నియామకం జరగలేదని వివరణ ఇచ్చారు.కానీ తనే 24గంటలు విద్యార్థుల పర్యావేక్షణ భాద్యతలు నిర్వహిస్తున్నాని తెలిపారు. ఆశ్రమ పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లును వివరణ కోరగా వార్డెన్ తన ఫ్యామిలీని తెచ్చుకునేందుకు వెళ్లాడని చెప్పడంతో వార్డెన్ చెప్పిన వివరణకు...హెచ్ఎం చెప్పిన సమాధానానికి పొంతన లేదని తెలుస్తోంది. ఇలా ఎవరికి వచ్చినట్లు వారు వ్యవహరిస్తుంటే ఆశ్రమ వసతిగృహంలో విద్యార్థుల చదువు మాట ఎలా ఉన్నా వారిపై పర్యవేక్షణ లేక వారి భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేలా వీరి వ్యవహార శైలి ఉన్నట్లు తల్లిదండ్రులు సైతం ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆ ఆశ్రమ బాలుర వసతిగృహంలో వంటకుక్ దగ్గర పనిచేసే డైలీవేజ్ హెల్పర్‌లే వాచ్‌మేన్ లాగా పనిచేయడం ఆశ్చర్యనికి గురిచేస్తుంది.వార్డెన్ పరిస్థితి ఇలా ఉంటే డైలీవేజ్ వర్కర్లలే అంతా తానై బాధ్యతలు చూస్తున్నట్లుగా తేటతెల్లమవుతోంది. అంతేకాకుండా వంట బాధ్యతలు సైతం ఆ వ్యక్తి నిర్వహిస్తుండటాన్ని తల్లిదండ్రులు ఆ వసతిగృహం పనితీరు పట్ల మండిపడుతున్నారు. వసతిగృహంలో సిబ్బంది పనితీరు ఇలా ఉంటే తమ పిల్లలకు జరగరానిది ఏదైనా జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని సిబ్బంది నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై ఏటీడీఓ చంద్రమోహన్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా విద్యార్థుల పర్యావేక్షణ డ్యూటీగా ఒక ఉపాధ్యాయుడు తప్పని సరిగా ఉంటారు.అలా లేనిచో విచారించి తగిన చర్యలు తీసుకుంటమని తెలిపారు.

# మున్సిపల్ వార్డుల్లో సమస్యలు విలయతాండవం

**- బీఎస్పీకి ఒక్క అవకాశం ఇవ్వండి**

**- పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 25 - ప్రభాతవార్త: జిల్లా నడిబొడ్డున ఉన్న కొత్తగూడెం మున్సిపాలిటీలోని 30వ వార్డులో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఆడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ... అయిదు సంవత్సరాలకు ఒకసారి ఓట్ల కోసం మాత్రమే ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థులు వస్తున్నారు తప్ప గెలిచిన తర్వాత ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. 30వ వార్డులో పది పదిహేను రోజులకు ఒకసారి కిన్నెరసాని మంచినీరు వస్తుందని, వార్డు ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. మార్చి నెల నుంచి వేసవికాలం ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ సమస్య యధావిధిగా వార్డుల్లో సమస్యలు ఉన్నాయన్నారు. గతంలో కొత్తగూడెంలో ప్రజల సౌకర్యార్థం సింగరేణి యాజమాన్యం వీధి కుళాయిలు ఏర్పాటు చేసిందని, అయితే కిన్నెరసాని నీరు ఇంటింటికీ సరఫరా చేస్తున్నామని డాంబికాలకు పోయి స్థానిక ఎమ్మెల్యే సింగరేణి వీధి కుళాయిలను నిర్వీర్యం చేశారని, దీంతో ప్రజలకు కిన్నెరసాని నీరు, సింగరేణి నీరు రెండు లభించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదల కోసం పనిచేసే బీఎస్పీ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మూస దోరణిలో ఎన్నికల్లో ఓట్లు వేయడం వల్లనే స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నా కొత్తగూడెం నియోజకవర్గంలో కనీసం అభివృద్ధి జరగకుండా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, మాలోత్ వీరు నాయక్, అల్లకొండ శరత్, శారదా, సుజాత, లక్ష్మీ పాల్గొన్నారు.




## కమ్యూనిటీ హాల్ రెనోవేషన్ చేపట్టాలి



కొత్తగూడెం, జూన్ 25 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని గౌతంపూర్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్ రెనోవేషన్ చేపట్టాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఆదివారం టీబీజీకేఎస్ నాయకులు కమ్యూనిటీ హాల్‌ను పరిశీలన చేశారు. ఏరియా జీఎంతో పాటు సివిల్ జీఎంకు పలు సార్లు కమ్యూనిటీ హాల్ విషయంలో విన్నవించడం జరిగిందని, ఏసీ సౌకర్యంతో పాటు కొన్ని మార్పులు చేర్పులు చేయాలని సూచించడం జరిగిందని, మెమోరాండం కూడా ఇవ్వడం జరిగిందని, పెళ్లి శుభకార్యాల నుంచి చిన్న పెద్ద ఏదైనా శుభకార్యం జరుగుతూనే ఉంటుందని, కాబట్టి వెంటనే కమ్యూనిటీ హాల్‌ను పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిమనమల రాజేశ్వరరావు, సత్తార్‌పాషా, చిట్టి సంపత్, సివిల్ సూపర్‌వైజర్ బెనహర్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు తమవంతు ప్రోత్సాహం అందిస్తాం: సీఐ రమేష్

కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 25 - ప్రభాతవార్త: క్రీడాకారులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని కొత్తగూడెం టూటౌన్ సీఐ రమేష్ అన్నారు. మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్ ఆధ్వర్యంలో నూతనంగా సీఐగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌ను ఆదివారం నాడు క్రీడా సంఘాల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించారు. శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, విఠల్, మొగిలి, కృష్ణారావు, నిహారిక తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉపాధ్యాయుడు తాటికొండ మృతికి పలువురి సంతాపం

జూలూరుపాడు, జూన్ 25 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని కరివారిగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు తాటికొండ కృష్ణారావు (75) ఆదివారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు సందర్శించి భౌతికకాయానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో లేళ్ల వెంకటరెడ్డి, దుద్దుకూరి మధుసూదన్‌రావు, ధరావత్ రాంబాబు, మంగీలాల్ నాయక్, లచ్చు నాయక్, లాలు నాయక్, తొండెపు సత్యనారాయణ, కృష్ణయ్య, చౌడం నరసింహారావు, వేల్పుల నరసింహారావులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా అసిస్టెంట్ సివిల్ ఇంజనీరింగ్ ఇంటర్నల్ రాత పరీక్ష

కొత్తగూడెం, జూన్ 25 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న 4 అసిస్టెంట్ సివిల్ ఇంజనీరింగ్ ఇంటర్నల్ పోస్టులకు భర్తీ చేయడం కోసం స్థానిక మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 95 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేయగా 87 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్ష నిర్వహణ, ఏర్పాట్లను జీఎం పర్సనల్ కే.బసవయ్య పరిశీలించారు. రాత పరీక్ష నిర్వహణ పూర్తిగా కంప్యూటర్ ద్వారా ఎటువంటి మానవ ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా, చట్టబద్దంగా సెక్యూరిటీ, విజిలెన్స్, సీసీ కెమెరా కట్టుదిట్టమైన భద్రత నిఘా చర్యల మధ్య జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట జీఎం విజిలెన్స్ ప్రసాదరావు, జీఎం సెక్యూరిటీ హనుమంతరావు, డీజీఎం ఆర్‌సీ ధన్నాల్ శ్రీనివాస్, డీజీఎం వేణుగోపాలరావు, సెక్యూరిటీ డీజీఎం వేణుమాధవ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారద పాల్గొన్నారు.

## నేటి నుంచి సొసైటీ ద్వారా వరి విత్తనాలు పంపిణీ

పాల్వంచ, జూన్ 25 - ప్రభాతవార్త:



పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా సోమవారం నుంచి వరి విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. వరి విత్తనాలు బీపీటీ సాంబ రకం 25 కేజీల సంచి రూ.882.50, యూటీయా 1061 రకం 30 కిలోల సంచి ధర రూ.1059కు విక్రయించనున్నామని, మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేగళ్ల కాల్వతండా వద్ద కిన్నెరసాని ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించిన సీపీఐ ప్రతినిధి బృందం

**- పట్టణ ప్రజల మంచినీటి కష్టాలను తీర్చకపోతే పెద్ద ఎత్తున మున్సిపాలిటీని ముట్టడిస్తాం**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**



కొత్తగూడెం టౌన్, జూన్ 25 - ప్రభాతవార్త: పట్టణ వ్యాప్తంగా గత మూడు నెలల నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న కిన్నెరసాని మంచినీటి సమస్యపై సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం రేగళ్ల కాల్వతండా వద్ద కిన్నెరసాని సంపును సందర్శించి లీకేజీ పైప్‌లైన్ రిపేరు పనులను పరిశీలించారు. పట్టణంలో కిన్నెరసాని మంచినీళ్ల సరైన సరఫరా లేక నెలల తరబడి ప్రజలు నీటి కష్టాలను అనుభవిస్తున్నారని, మంచినీటి కష్టాన్ని తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అలాగే మంచినీటి సమస్య ఉత్పన్నమైనప్పుడు ప్రత్యామ్నాయ చర్యల ద్వారా ప్రజల నీటి కష్టాలను తీర్చాల్సిన యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలను గాలికి వదిలేసి ప్రజల్ని నీటి కష్టాల్లో నెట్టివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం వ్యాప్తంగా వార్డుకు రెండు మినీ వాటర్ స్కీంలు గతంలో ఉండేవని అలాంటి మినీ వాటర్ స్కీమ్‌లను రిపేరు చేయించకుండా గాలికి వదిలేయడంలో నేడు సమస్యలు ఎదురవుతున్నారని, తక్షణమే అన్ని వార్డుల్లో ఉన్న మినీ వాటర్ స్కీములు రిపేరు చేసి వార్డుకు రెండు చేతిపంపులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి, మునిగడప వెంకటేశ్వర్లు, బానోత్ చందర్, బానోత్ శ్రీనివాస్, షాబుద్దీన్, నరేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




# గోదావరి కరకట్ట పెంచి, పొడిగించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి

## -సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

గోదావరి వరదల నుండి భద్రాచలం ముంపుకుగురి కాకుండా కరకట్టను పెంచి, పొడిగించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, గత సంవత్సరం వరదలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎంబీ న్నారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మచ్చా వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు ప్రారంభం కావడంతో గోదావరి వరద పెరిగే అవకాశం ఉందని, తక్షణం అధికారులు వచ్చే వరదలను



ఎదుర్కోవడం కోసం కరకట్టకు ఉన్న స్లూయిజ్‌లను మరమ్మత్తులు చేసి లాకులు లీకులు కాకుండా పటిష్టం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం వచ్చిన గోదావరి వరదలకు భద్రాచలం పట్టణంలోని సగభాగం ముంపు గురైందని, నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలం వచ్చిన సందర్భంగా కరకట్ట అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తక్షణమే నిధులు మంజూరు చేసి కరకట్ట నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్‌తో భద్రాచలం ముంపుకు గురవుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలు చేస్తున్నాయే తప్ప రక్షణ చర్యలకు పూనుకోవడం లేదని విమర్శించారు. రానున్న కాలంలో భద్రాచలం పట్టణ రక్షణ కోసం సిపిఎం పార్టీ అన్ని పక్షాలను కలుపుకొని ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాస్, జీవనజ్యోతి, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేయాలి

## -సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద నిరసన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతాంగానికి హామీ ఇచ్చిన విధంగా పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మండల పరిధిలోని లచ్చిగూడెం, అడవిరామావరం, పెద్ద ఆర్లగూడెం, గ్రామాల పోడు రైతులతో కలిసి ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం మాట్లాడుతూ .. జూన్ 24న పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మరలా వాయిదా వేయడాన్ని ఆయన తప్పుపట్టారు. మాట తప్పడం కేసిఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. పోడు రైతాంగానికి వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మిడియం శంకర్, సునీత, ముద్దరాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణమ్మకు నివాళులు

## -నివాళులర్పించిన పలువురు ప్రజాప్రతినిధులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి వదిన అన్నపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె దశ దిన కర్మకు సీతారాంపురం గ్రామంలో జరిగిన దశదిన కర్మకు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు హాజరై అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్నెం సత్యనారాయణమూర్తి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మీ, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, సర్పంచ్‌లు మట్టా వెంకటేశ్వరరావు, సోడి జ్యోతి, భూక్యా చందు, కాటిబోయిన చిన్నవెంకటేశ్వర్లు, కణితి రాజమ్మ, తెల్లం భీమరాజు, ఎం.డీ.జానిపాషా, తునికి కామేష్, అవకా వీర్రాజు, దామెర్ల శ్రీనివాసరావు, మెత్కూరి శ్రీకాంత్, కొత్త మల్లేష్, వివిధ పార్టీ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన కాంగ్రెస్ పార్టీ బృందం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపుడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ టీపీసీసీ మెంబర్ చంద్రశేఖర్‌చక్రవర్తి మాట్లాడుతూ .. ఇంటింటి ప్రచారంలో వరంగల్ రైతు డిక్లరేషన్ అండ్ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ విధి విధానాల పట్ల అవగాహన కల్పిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ నిత్యం ప్రజాధరణతో కాంగ్రెస్ పార్టీ గెలుపేల లక్ష్యంగా కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. మండల ప్రధాన కార్యదర్శి కారం శ్రావణ్, తేజావత్ హరీష్, ఎస్కే ఖాజామియా, కామేశ్వరి చౌదరి, వీణా, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



హుజురాబాద్‌లో జీఎస్ఆర్ యూట్యూబ్ ఛానల్ కెమెరామెన్ అజయ్ ముదిరాజ్‌ను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కిడ్నాప్ చేసి బంధించి కొట్టి చిత్రవధలకు గురి చేయడమే కాకుండా తన ముదిరాజ్ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడినందుకు నిరసనగా భద్రాచలం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాగం నిర్మలానందం ముదిరాజ్ మాట్లాడుతూ.. అధికార మదంతో ఆగ్రకుల అహంకారంతో కెమెరా మ్యాన్ అజయ్ ముదిరాజ్‌పై చేసిన దాడి యావత్ ముదిరాజ్ సామాజిక వర్గం మీద చేసిన దాడిగా భావించి, రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. 24 గంటల్లోగా పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజులకు బహిరంగద క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో భద్రాచలంలో కూడా దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్నామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. కౌశిక్ రెడ్డి ఖబడ్దార్ ముదిరాజులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే భవిష్యత్తులో నిన్ను రాష్ట్రంలో ఎక్కడ తిరగనీయకుండా అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాగం కొండా ముదిరాజ్, అంబటి అర్జున ముదిరాజ్, సాయిబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, చుక్క మాధవరావు ముదిరాజ్, పసుపులేటి నాగార్జున ముదిరాజ్, పోతురాజు నరసింహారావు, ఆత్మకూరు రమేష్, వేటగాని సత్యం, మాస్టారు, గాజుబోయిన రాంబాబు, అంబటి నాగు, అబంటి మణికంఠ, పోతురాజు సురేష్, అరవిందు, గాదిని పోయిన ప్రభాకర్, పోతురాజు నాగరాజు, రవి, గొడుగు మురళి, అక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాజన్ సంపర్క్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజేపీ నేతల విస్తృత ప్రచారం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

మహాజన్ సంపర్క్‌లో భాగంగా నాలువ రోజు భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో లంబాడీ కాలనీ, సుందరయ్య నగర్ కాలనీ, ఆదర్శ్ నగర్ కాలనీ, పోలింగ్ బూత్ నెంబర్ 160, 161,163,164 బూత్‌లలోని ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రంలోని ప్రధాన మోడీ 9 సంవత్సరాల పరిపాలన పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా 9090902024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి ప్రధానికి మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు ప్రధాన కార్యదర్శులు ముక్కెర కోటేశ్వరి, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, ఓ.సాయి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, గద్దం శ్రీహరి,కొంజర్ల ముక్తేశ్వరరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొగ్రుముచ్చు జయరాజు, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాలు సమీరా, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయి, లక్ష్మణ్, రామకృష్ణ, సమ్మయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ నాయకులలపై బిఆర్ఎస్ గుండాల దాడి తీవ్రంగా ఖండిస్తున్నాం

## -జిల్లా ఉపాధ్యక్షుడు కే.వీ.రమణ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బహుజన సమాజ్ పార్టీ అత్యవసర సమావేశంలో మధ్యాహ్నం అశ్వారావుపేట మండలం మల్లయిగూడెం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి మడకం ప్రసాద్, కార్యకర్తలపై స్థానిక బిఆర్ఎస్ సర్పంచ్ నారం శేఖర్, వారి అనుచరులు దాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సమావేశంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కే.వి.రమణ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా భారత రాష్ట్ర సమితి వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ గడపగడపకు గజరాజు అంటూ ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర



అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ త్యాగాలను వివరిస్తూ అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి మడకం ప్రసాద్ చేస్తున్న ప్రచారాన్ని ఓర్వలేక స్థానిక బీఆర్ఎస్ సర్పంచ్ నారం శేఖర్, వారి అనుచరులు ప్రచారాన్ని అడుగడుగున అడ్డుకుంటూ బీఎస్పీ పార్టీకి వస్తున్న ఆదరణను ఓర్వలేక వారిపై దాడి చేశారని తీవ్రంగా దుయ్యబట్టారు. దాడి చేయడం అనేది రానున్న ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓటమికి ఇదే నిదర్శనం అని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక పోలీసులు దీనిపై తగు విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ పలక ఆదిలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, కార్యదర్శి ఇల్లందులో శేషు, సోడే వీరస్వామి, కొప్పుల రాంబాబు, గద్దం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ మార్చ్ ముగింపు సభను విజయవంతం చేయండి

## -మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్



ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త): జులై 2 నుండి 5వ తేదీలోపు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించనున్న పీపుల్స్ మార్చ్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు హాత్ సే హాత్ జోడో యాత్ర స్ఫూర్తితో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మొదలుపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈనెల 2 నుండి 5వ తేదీలలో ఖమ్మం జిల్లాలో ముగుస్తుందని, అందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సభకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అది నాయకులు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొనున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. పాలేరు పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వర్‌రావు నాయకత్వంలో పొన్నెకల్లు దగ్గర పీపుల్స్ మార్చ్ ఫైలాన్ ఆవిష్కరించడం జరుగుతుందని, అనంతరం ముగింపు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.న ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి రాయల నాగేశ్వర్‌రావు, వైరా పీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాడ్లపల్లి సంతోష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుసేన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరి కిరణ్, నాయకులు హఫీజుద్దీన్, పెద్దబోయిన దుర్గాప్రసాద్, తోట జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ దాతృత్వం




ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త): తలసేమియాతో బాధపడుతూ విద్యనభ్యసిస్తున్న చిన్నారులను ప్రోత్సహించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను విమానం ఎక్కించి విహార యాత్రకు తీసుకెళ్తున్నట్లు ఆ సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచంద్ర తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసి ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయిన ముగ్గురు చిన్నారులను ఆదివారం హైదరాబాద్ నుండి వైజాగ్‌కు విమానంలో తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసేమియా చిన్నారులను పాఠశాలలకు పంపించేందుకు తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని, వారిలో భయంను తొలగిస్తూ, చిన్నారులను విద్యలో ప్రోత్సహించేందుకు చిన్నారులను విహార యాత్రలకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది పదిలో ఉత్తమ మార్కులతో పాస్ అయిన విద్యార్థులను విమానం ఎక్కిస్తామని చిన్నారులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది శ్రీలక్ష్మి, మన్విత, చరణ్‌లు పదిలో పాస్ కావడంతో హైదరాబాద్ నుండి విశాఖపట్నం వరకు విమానంలో తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆరు సంవత్సరాలుగా ప్రతి ఏటా పదిలో పాస్ అయిన తలసేమియా చిన్నారులను సంస్థ తరపున విమానం ఎక్కిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పి.అనిత పాల్గొన్నారు.

# ఖమ్మం,సోక్రటీకి ఎంపికైన ఎస్.బి.ఐ.టి విద్యార్థిని

ఖమ్మం విద్యా విభాగం, జూన్ 25, (ప్రభాతవార్త):



ఖమ్మం నగరంలోని ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని ఎండి. సనా తబస్సుమ్ మెర్క్స్,సోక్రటీ కంపెనీకి ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కంపెనీ ఆన్‌లైన్ ద్వారా తెలంగాణ మొత్తంగా 700 మంది విద్యార్థులకు 17 మందిని ఎంపిక చేస్తే వారిలో ఎస్.బి.ఐ.టి విద్యార్థి ఒకరు ఎంపికైయ్యారని తెలిపారు. వార్షిక వేతనం రూ. 4 లక్షలు అని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని ప్రస్తుత పరిస్థితులలో కూడా మా విద్యార్థులు ధృడ చిత్తంతో, వివిధ కంపెనీలకు ఎన్నికవుతూ ఈ సంవత్సరం కూడా రికార్డు స్థాయిలో 251 మంది ఎన్నికవడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకాడమిక్ డైరెక్టర్స్ డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. సుభాష్ చందర్, డా. రవీంద్ర బాబు, టి.పి.ఓ.లు ఎన్. సవిత, ఎ. మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరిలో నిజామాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డిగోవర్ధన్, టీఎస్ ట్రాన్స్‌కో సంస్థ సీఎండీ మరియు చైర్మన్ డీ.ప్రభాకర్‌రావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి మెమొంటోను బహూకరించి, ప్రసాదాన్ని అందజేశారు. ముందుగా వీరికి భద్రాచలం ఆర్టీవో రత్నకళ్యాణి ఘనస్వాగతం పలికారు.




# షిర్డీ సాయి బాబా వారికి అన్నాభిషేకం

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):



గాంధీచౌక్ వరప్రదాత షిర్డీసాయి మందిర 13వ వార్షికోత్సవం సందర్భంగా గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా ఆదివారం గణపతి పూజ, మంటప ఆరాధన శ్రీ సాయినాధునికి అన్నంతో అన్నాభిషేకం, సకల జనుల ఆరోగ్యం కొరకు అరుణ హోమం సాయి హారతులు, నీరాజన మంత్రపుష్పము, చతుర్వేదస్సి, వేములపల్లి వెంకటేశ్వరరావు, సెక్రెటరీ అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల వెంకట జగన్మోహనరావులు తెలిపారు. అలాగే ఎటమావారం రాత్రి 7:30



గంటలకు అంగరంగ వైభవంగా, నుల పండుగగా జరిగే ఆదిదంపతులైన పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జ్ఞాన ప్రదాతకు సముచిత స్థానం

## -సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త): ఖమ్మం జిల్లా జ్ఞాన ప్రదాత గెంటాల నారాయణరావు విగ్రహం ఏర్పాటులోనూ, కళాశాల అభివృద్ధిలోనూ తమ ప్రభుత్వం కీలక భూమిక నిర్వహిస్తుందని సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పూర్వ విద్యార్థుల కన్వీనర్ నల్లమోతు తిరుమల రావు అధ్యక్షతన జరిగిన ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమాలోచనాసమితి ప్రారంభసభలో ఆయన మట్లాడుతూ.. కళాశాల అభివృద్ధి కొరకు మంత్రి అజయ్‌కుమార్ రూ.15లక్షలు మంజూరు చేశారని, పూర్వ విద్యార్థులు చేసిన తీర్మాణాలు పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు. ఇల్లెందు రోడ్డుకు గెంటాల నారాయణరావు పేరు పెట్టాలని చేసిన తీర్మానం అమలుతో పాటు ఆయన కాంస్య విగ్రహంకు అయిన ఖర్చులో సగం భరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే కళాశాలలో చదివి ఈ స్థాయికి ఎదిగిన మేము కళాశాల సమస్యల పరిష్కారంలో తమతో పాటు ఉంటామని పూర్వ విద్యార్థులకు వాగ్దానం చేశారు. కార్పొరేటర్ కృష్ణ మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల కోరికలు మంత్రి సహకారంతో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్‌లో అవసరమైన సహకారం డిమాండ్ల విషయంలో మీ వెంట ఉంటామని హామీ ఇచ్చారు. సభలో పూర్వ విద్యార్థుల సమాలోచనా సమితి తరపున డాక్టర్ శీలం పాపారావు, కత్తి నెహ్రూ, పూర్వ విద్యార్థి నాయకులు షౌకత్ అలీ, గిరి, వంకాజ లక్ష్మీనారాయణ, మోత్కూరి నాగేశ్వరరావు, ఎస్.కే.పాషా, ఎం.పుల్లయ్య, ఆనంద్, అన్నపూర్ణదేవి, అలవాల నాగేశ్వరరావు, కళాశాల లెక్చరర్ రావులపాటి సీతారాం తదితరులు మాట్లాడారు.



# అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలి





**మరిపెడ, జూన్25, ప్రభాతవార్త**

ఉమ్మడిరాష్ట్రంలో డోర్నకల్ నియోజకవర్గం ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో చూసి ప్రజలు ఓటు వేయాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం చైర్‌పర్సన్ సిందూరకుమారి ఆధ్వర్యంలో మున్సిపాలిటి పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు, మహిళలు కోలాటాలు, నృత్యాలు, డప్పుచప్పుళ్లతో బాణాసంచా పెల్చుతూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి అండగా నిలిచి తెలంగాణలో ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారన్నారు. 500జనాభా కలిగిన 3200తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు స్వయం పరిపాలన అవకాశం కలిగించారన్నారు. దళితబంధు పథకంతో దళితుల్లో వెలుగులు నింపారని, సకల సౌకర్యాలతో నిరుపేదలకు ఉచిత వైద్యం అందించిన ఏకైక వ్యక్తి సిఎం కేసీఆర్ అన్నారు. స్థానికేతరులకు ఇక్కడ అవకాశం ఉండదని డోర్నకల్‌లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుమీద నడక లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, చాపల యాదగిరిరెడ్డి, కౌన్సిలర్లు రేఖ లలితవెంకటేశ్వర్లు, మాచర్ల శ్రావంతిభద్రయ్య, శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు నాగేశ్వర్‌రావు, మక్సుద్, డి.లలితవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం



**మహబూబాబాద్, జూన్25, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుంటంబానికి అండగా ఉంటామని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఇటీవల ప్రమాధవశాత్తు మరణించిన కుటుంబాలకు ఆదివారం రూ.2లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కోసం పనిచేసే కార్యకర్తలకు అండగా ఉంటామని ఏ కష్టం వచ్చినా ముందువరుసలో ఉంటామన్నారు. సిఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అవి వారికి చేరేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే సిఎం కేసీఆర్ వారిని అభివృద్ధిపథంలో నడిపించేందుకు వినూత్నమైన పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఎం.బుచ్చమ్మ, పి.మోహన్‌రెడ్డి, ఎం.లలిత, డి.జ్యోతి, బి.బుజ్జి, బి.శ్రీను, బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహావిష్కరనలో కార్మిక నాయకులు



**వరంగల్ జూన్25 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కణ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో విగ్రహావిష్కరణకు బిఎన్ఆర్‌కెఎస్ హన్మకొండ జిల్లా కార్మిక నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజీమొద్దీన్, జిల్లా కార్యదర్శి కాళేశ్వరం రాజేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల భిక్షపతిలు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసీ నివాలులు అర్పించారు. ఈ కార్యమ్రంలో గ్రామ కార్మికులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా మేకల చేరాలు

**ఎల్కతుర్తి జూన్ 25 ప్రభాతవార్త:**

తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షునిగా మండలంలోని సూరారం గ్రామానికి చెందిన మేకల చేరాలును నియమిస్తూ తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పల్లెపాటి శ్యాం కుమార్ రాష్ట్ర కార్యదర్శి తొందూరి ఎల్లయ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సంధర్బంగా మేకల చేరాలు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యే కృతజ్ఞతలు తెలియజేశారు. నా మీద పెట్టుకున్న నమ్మకానికి పూర్తి సహాయ సహాకారాలు అందిస్తానని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## యాదవ సంఘం పెద్దమనిషిగా వెంకటేశ యాదవ్



**ఎల్కతుర్తి జూన్ 25 ప్రభాతవార్త:**

ఎల్కతుర్తి మండలం యాదవ సంఘానికి టౌన్ అధ్యక్షులుగా వెంకటేశ్ యాదవ్‌ను ఎన్నుకున్నట్లుగా మండల యాదవ సంఘం తెలిపారు. సార గొల్ల పెద్దమనిషిగా పాక చంద్రమౌళి, చిట్టి అధ్యక్షులుగా జంగం రాజు, ఉపాధ్యక్షులు ఓదెలు, ప్రచార కార్యదర్శి జంగం శ్రీను, క్యాషియర్ సమ్మయ్య, సభ్యులుగా జంగం సురేష్, ఓదెలు, కొమురయ్య, మల్లయ్య, తిరుపతిలను ఎన్నుకున్నారు. ఈ సంధర్బంగా వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సీనియర్ నాయకులతో కలిసి కట్టుగా యాదవ సంఘానికి కృషి చేస్తానని ఈ అవకాశాని సహకరించిన మండల జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతుల తెలియ జేశారు.

## అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఇల్లు నేలమట్టం

**ఎల్కతుర్తి జూన్ 25 ప్రభాతవార్త:**



మండలం కేంద్రంలోని ధామెర గ్రామంలో అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఇల్లు నేలమట్టం అయ్యిందని భాధితులు సాతూరి రాజేందర్ ప్రవళిక తెలిపారు. ఎప్పటిలాగానే నిద్రిస్తున్న క్రమంలో అర్ధరాత్రి వర్షం కురువడం ఉరుములు మెరుపులు రావడంతో అప్రమత్తం అయ్యామని వెంటనే బయటకు వచ్చామని అన్నారు. ప్రాణాలను కాపాడుకున్నామని ఇల్లును కోల్పోయమని రోజు వారి కూలి చేసుకుని జీవించే మాకు తిరిగి ఇంటిని నిర్మించు కోవాలంటే కష్టతరమైన విషయమని కన్నీరు పర్యంతం అయ్యారు. సంబందిత అదికారులు ప్రజాప్రతినిధులు దయామయులు చోరవ తీసుకుని ఇంటి నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తనంగిణి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా దాట్ల సునిల్



**హసన్‌పర్తి జూన్25 ప్రభాతవార్త:**

హసన్‌పర్తి 66వ డివిజన్ అంబేడ్కర్ కాలనీ వాసుల సమక్షంలో తరంగిణీ యూత్ అసోసియేషన్ కార్యవర్గం నియమించారు. ఈ కార్యవర్గానికి అధ్యక్షులు దాట్ల సునిల్, ఉపాధ్యక్షులు జన్ను మధు, ప్రధానకార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్, క్యాషియర్లు ఇమ్మడి కరుణాకర్, గాజుల క్రాంతి, కార్యవర్గ సభ్యులు జన్ను సృజన్, జన్ను సుమన్, సునిల్, ప్రవీణ్. చిట్టి బాబు, సాయిరాం, గాజుల అనిల్, మట్టెడ రమేశ్, శ్రీనాథ్, ప్రశాంత్, మేకల రాకేశ్, కరుణాకర్, బాలు, తరుణ్, అరుణ్, బోడ ప్రమోద్, ఇమ్మడి రాజేశ్, రణధీర్, బొంకూరి నాగరాజేశ్, తాళ్ల వినీత్, వసంత్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌషిక్ రెడ్డి దిష్టి బోమ్మ దగ్ధం

**బీమవేదేవరపల్లి జూన్25 ప్రభాతవార్త:**

హుజురాబాద్ నియోజవర్గం ఎమ్మెల్సీ కౌషిక్ రెడ్డి దిష్టి బోమ్మను ముల్కనూర్ ముధిరాజ్ సంఘం అధ్యక్షులు దొంతర వేణి శ్రీకాంత్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌషిక్ రెడ్డి ముధరాజ్ జర్నలిస్ట్ అజయ్‌ను కిడ్నాప్ చేసి ముధిరాజ్ జాతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా ఆదివారం ముల్కనూర్ ముధిరాజ్ సంఘం ముధిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో పాడి కౌషిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశామన్నారు. ఎమ్మెల్సీ కౌషిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే రాష్ట్రంలో ఏ గల్లీలో తిరగలేవని నీ అహంకారాన్ని తగ్గించి రాజకీయంగా సమాది చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్ల నర్సింగాపూర్ అధ్యక్షులు భువనగిరి రాంబాబు, రంగయ్యపల్లి అధ్యక్షులు యామ రాము, ఉపాధ్యాక్షులు అలుగు సంపత్, కార్యదర్శి ఇట్టవేణి నాగరాజు, కూన పెద్ద కనకయ్య, కూన కనకయ్య, పూజ మారుపాక మొగిళి, మిట్టపల్లి రవి, సుంచు రాంబాబు, జీరా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



వరంగల్ నగరంలోని దేశాయిపేటకు చెందిన మాజీ కార్పొరేటర్ జన్ను అహరోన్ కుమార్తె యునాని వైద్యురాలు పార్లిషారోస్ శనివారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందిన విషయం తెలుసుకొని ఆదివారం ఉదయం వారి నివాసానికి వెళ్లి ప్రార్ధీవ దేహం వద్ద నివాళ్లర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఎమ్మెల్యే న్నపునేని నరేందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్ సురేష్, జోషిలతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం తూర్పు నియోజకవర్గంలోని ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు.

## కూలీలతో కలిసి వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలు నాటిన ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త :



రైతు కూలీలతో కలిసి వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలు నాటారు ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ. నియోజకవర్గంలోని గార్ల మండలం గోపాలపురం గ్రామపంచాయతీలోని దాకేతండాలో కూలీతో కలిసి సరదాగా మాట్లాడుతూ విత్తనాలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైత సంక్షేమ ప్రభుత్వమని, రైతన్నల కోసం అహర్నిశలు కృషి చేస్తూ వెన్నుదన్నుగా నిలుస్తూ రైతుల కసం ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా, వంటి ఎన్నో వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. తమతో కలిసి విత్తనాలు నాటడంతో రైతు కూలీలు, మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఉప్పొంగిన అభిమానం.. ఉరకలేసిన ఉత్సాహం..

### - మడత క్యాంపు కార్యాలయ

### ప్రారంభానికి తరలివచ్చిన అభిమానులు

ఇల్లెందు, ప్రభాతవార్త :



యువత అభిమానం ఉప్పొంగింది. అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంతో ఉరకలేసింది. వృద్ధులను ఆప్యాయంగా ముద్దాడుతూ ఆశీర్వదించారు. తమకు అంగా నేత వచ్చాడంటూ ఉరకలు వేశారు. ఇల్లెందు పట్టణంలో ఆదివారం ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఏక్తా హౌస్ (క్యాంపు కార్యాలయం)ను స్థానిక ప్రముఖ కూరగాయల వ్యాపారి గౌస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు పటాసులు కాల్చారు. గజమాలలతో మడత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ మడత రమా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ కలిసి తన పేరు మీద ఏక్తా హౌస్‌లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ అన్ని కులాలు, మతాల వారు ఐక్యతకు ప్రతీకగా కూర్చొని మాట్లాడుకోవచ్చని తెలిపారు. ప్రజాభీష్టం మేరకు రానున్న ఎన్నికల్లో తమ ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలే తమకు యజమానులని, వారికి తాము సేవకులము మాత్రమేనని వారి సూచనలే పాటిస్తామంటూ స్పష్టం చేశారు. పదవులు ఉన్నా లేకపోయినా తమపై వేల మంది ఆప్యాయత, అనురాగాలు, విశ్వాసం, నమ్మకం ఉండటం అదృష్టమన్నారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ ఇల్లెందులో ఎవరైనా ఎమ్మెల్యేగా గెలవాలంటే తమ సహకారం, మద్దతు లేనిదే గెలవడం కష్టమన్నారు. ఈ మాటలు అక్కసుతోనో, అహంకారంతోనో అన్నట్లైతే ప్రజలను మరిచిపోయి నియంతగా పాలించే వారందరికీ ఇది వర్తిస్తుందన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన తర్వాత ప్రజలనే పట్టించుకోకుండా తమ స్వలాభం, స్వార్థం కోసం రాజకీయ నాయకులు పనిచేయడం ఇల్లెందు రాజకీయ దౌర్భాగ్యమన్నారు. తమ ప్రయాణం ఎటువైపు ఉండాలో ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## జేకే ఓసీలో స్వచ్ఛత పక్వాడా నిర్వహణ

ఇల్లెందు, ప్రభాతవార్త :




కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఈ నెల 16 నుంచి 30 వరకు సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న చేయి చేయి కలుపుదాం.. స్వచ్ఛ ఉద్యమం చేవడదాం అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్స వాలను పురస్కరించుకొని జేకే ఉపరితలగనిలోని వర్క్‌షాపుల ప్రాంగణంలో స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ ఒక గొప్ప కార్యక్రమం అని, స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో స్వచ్ఛత, పరిశుభ్రత ముఖ్య భూమిక పోషిస్తుందని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లైతే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ గృహాలను, ఏవిధంగా అయితే శుభ్రంగా ఉంచుకుంటారో, అదే విధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం జేకే ఓసీ వర్క్‌షాపు ప్రాంగణంలో ఉన్న చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్, ఇంజనీర్ చిన్నయ్య, పర్యావరణ అధికారి ధనుంజయరెడ్డి, డీవైపీఎం శ్రీహరి, కిషన్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలివ్వాలి : మధు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 24 నుంచి పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తామని ప్రకటించి అర్థాంతరంగా నిలిపి వేసిందని తక్షణమే పంపిణీ చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. ఇల్లెందులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే ప్రజా ఉద్యమాలను పక్కదోవ పట్టించేందుకు 11 లక్షల 50 వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని పూనుకొన్నట్లు అసెంబ్లీలో సీఎం ప్రకటించినా, ఆయన మాటలు మోసపూరితంగా ఉన్నాయన్నారు. తానే తన మనుషులను కోర్టులకు పంపించి కోర్టు తీర్పుల ద్వారా పట్టాలు కాకుండా అడ్డుపడుతున్నట్లు తెలుస్తుందన్నారు. ఇదే జరిగితే రానున్న ఎన్నికల్లో కేసీఆర్, బీఆర్ఎస్ చరిత్ర చెత్త బుట్టల్లోకి వెళ్లడం ఖాయమన్నారు. దీనిలోపై ఈనెల 24 నుంచి మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. మోసపూరిత విధానాలను నిరసిస్తూ యుద్ధ ప్రాతిపదికన పట్టాలు పంపిణీ కొనసాగించకుంటూ జూలై లో గ్రామ, మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తమ నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వం స్పందించకుంటే ఎమ్మెల్యేలను అడుగడుగున అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిస్తున్నామని తెలిపారు. క్యాంపు కార్యాలయాల ముందు, మంత్రుల కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు చేపడతమాని హెచ్చరించారు. తాము దశల వారి ఆందోళనకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో న్యూడెమోక్రసీ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, యాకన్న, నర్సింహారావు, సారంగపాణి, సరోజన పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐను కలిసిన మండల బిఆర్ఎస్ పార్టీ కమిటీ

బోనకల్ ప్రభాతవార్త:

బోనకల్ మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి.సాయికుమార్‌ని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. నిజాయితీ, నిబద్ధతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయండి : గుమ్మడి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :




సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి మార్గ నిర్దేశకుడు డి.వెంకటకృష్ణ ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తెలిపారు. డీవీ కృష్ణ అలుపెరగని యోధుడని, ఆయన ఆశయ సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని వివరించారు. సమావేశంలో నాయకులు షేక్ యాకూబ్ షావలి, బుర్ర వెంకన్న, పాయం వెంకన్న, వేముల గురునాథం, పిల్లి మల్లేష్, రంజాన్, వీరన్న, శేషయ్య పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చుంచుపల్లి, జూన్ 25 - ప్రభాతవార్త:



పుట్టినప్పుడు తల్లిదండ్రులు, కుటుంబీకులు తొలి స్నేహితులని, పాఠశాలలో చదువుకునేటప్పుడు తోటి విద్యార్థుల స్నేహం దేవుడిచ్చిన వరమని తలచుకున్నారు రుద్రంపూర్ సింగరేణి ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. 1996-97 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై కలిశారు. రుద్రంపూర్ సింగరేణి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా ఇతర రాష్ట్రాల్లో ఉన్న స్నేహితులంతా ఒక చోటికి చేరుకున్నారు. అందరూ కలిసిమెలిసి సందడి చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా పూర్వ విద్యార్థులకు మెమోంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజనులపై అటవీ అధికారుల దౌర్జన్యాన్ని అరికట్టాలి

### - జెడ్పీటీసీ మేరెడ్డి వసంత

లక్ష్మీదేవిపల్లి, జూన్ 25 - ప్రభాతవార్త:

బంగారుచెలక, మైలారం ప్రాంతంలోని ఆదివాసీ గిరిజనులపై అటవీశాఖఅధికారులు దౌర్జన్యాన్ని అరికట్టాలని, పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనుల వద్ద నుంచి వసూళ్లకు పాల్పడుతున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ మేరెడ్డి వసంత డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని, పట్టాలు వచ్చేంత వరకు సాగు చేయవద్దని ఆంక్షలు విధించడం సరికాదని, కాలం ఇప్పటికే ఆలస్యం అయిందని, మళ్లీ అదును రావడం కష్టతరంగా ఉంటుందని, రైతులు సాగుకు అడ్డుపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్న వారిపై యాక్షన్ తీసుకోవాలని కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దమ్మపేట ఏజెన్సీ,జూన్ 25, ప్రభాతవార్త: దమ్మపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991 -92 విద్యా సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్యను బోధించిన అధ్యాపకులను ఆహ్వానించి పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికారు. పూర్వ విద్యార్థులంతా తమ తమ అనుభవాలను పంచుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో తమ వంతు అభివృద్ధికి కృషి చేయాలని తీర్మాణం చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా వద్ద విద్యనభ్యసించి వివిధ రంగాలలో స్థిరపడి ఏ స్థాయిలో ఉన్నా గురువులను మరిచిపోకుండా ఈ కార్యమానికి మమ్ములను ఆహ్వానించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మీరు మీ జీవితాలలో స్థిరపడటం గ్వరకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినులు మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ కూడా ఇస్తూ మమ్ములను ఈ స్థాయిలో ఉంచారని పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు విజయ మారుతీ శర్మ, దిశ కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ పాతనాటి శ్రీనివాసరావు, రామారావు, వెంకట కుమార్, రాంమ్మోహన్‌రెడ్డి, నాగరాజు, రావు శ్రీధర్, పిట్టల రాంబాబు, లీల, పద్మజ, శైలజ, కవిత, రాధ తులసి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలిన మండల గౌడ సంఘాల సభ్యులు

దమ్మపేట, జూన్ 25 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గౌడ, గీత వృత్తిదారుల సంక్షేమం, అభివృద్ధి కోసం హైదరాబాద్‌లోని కోకాపేటలో 5 ఎకరాల భూమిని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ట్రస్ట్ భవనం నిర్మాణానికి రూ.5కోట్లను కేటాయించగా ఆదివారం భవన నిర్మాణ భూమి పూజ జరిగింది. మంత్రి శ్రీనివాస్ గౌడ్ భూమిపూజ చేయగా రాష్ట్ర నలమూలల నుండి గౌడ సామాజిక ప్రజా ప్రతినిధులు, కుల పెద్దలు, ప్రతినిధులు, గీత కార్మికులు హాజరు అయ్యారు. కాగా ఈ సభలో మంత్రి గీత కార్మికులకు రూ.5లక్షల గీత భీమా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట గౌడ సంఘం సభ్యులు పానుగంటి సత్యనారాయణ, నాగుల సూరి, పానుగంటి లక్ష్మణ్, మిడతా శ్రీను, అశ్వారావుపేట ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములన్నింటికి హక్కు పత్రాలు ఇవ్వాలి

అశ్వారావుపేట రూరల్, జూన్ 25 ప్రభాతవార్త: రాష్ట్రంలో సాగులో ఉన్న పోడు భూములన్నింటికి హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘ రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం అశ్వారావుపేట పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గొత్తికోయలతో సహా గిరిజనులు, ఇతర పేదలు దశాబ్దాలుగా సాగు చేసుకొని జీవిస్తున్న పోడు భూములన్నింటికి 10 ఎకరాల వరకూ హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. తిరస్కరించామని చెబుతున్న దరఖాస్తులను పునఃపరిశీలించాలని, సాగుదారులపై అక్రమంగా పెట్టిన కేసులన్నింటిని బేషరతుగా ఉపసంహరించుకోవాలని కోరారు. లేని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. గోకినేపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్‌పి, బిఆర్ఎస్ నాయకుల ఘర్షణ

**తన కారును ధ్వంసం చేసి, తనను గాయపర్చారని**

**ఆరోపిస్తున్న బిఎస్‌పి నాయకుడు మడకం ప్రసాద్ దొర**

అశ్వారావుపేట రూరల్, జూన్ 25 ప్రభాతవార్త:




ఓ భూమి విషయంలో బిఎస్‌పి, బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ జరగ్గా తన కారును ధ్వంసం చేసి తనపై దాడి చేశారంటూ బిఎస్పీ నాయకుడు పోలీస్‌లను ఆశ్రయించాడు. ఆదివారం మండలంలో జరిగిన సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మల్లాయిగూడెం సర్పంచ్ నారం రాజశేఖర్‌కు, అదే గ్రామానికి చెందిన బిఎస్పీ నాయకుడు సంగం దుర్గారావులకు గత కొంతకాలంగా ఓ భూమి విషయంలో వివాదం నడుస్తుంది. ఈ నేపథ్యంలో ఆదివారం దుర్గారావు ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నుతుండగా వారి ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ సమయంలో అక్కడే ఉనన బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మడకం ప్రసాద్ దొరపై సర్పంచ్‌తో పాటు అతని అనుచరులు దాడికి పాల్పడ్డారని బాధితుడు వాపోయాడు. పార్టీ వ్యవహారాలు చర్చించేందుకు వెళ్ళిన తనపై దాడికి పాల్పడడమే కాకుండా తన కారుని విచక్షణ రహితంగా ధ్వంసం చేశారని ప్రసాద్ ఆరోపిస్తున్నాడు. ఇదిలా ఉండగా ఇరువురి మధ్య నడుస్తున్న భూ వివాదంలో జోక్యం చేసుకోవడమే కాకుండా సంగం దుర్గారావుని రెచ్చగొట్టి భూమిలోకి చొరబడేందుకు ప్రోత్సహిస్తున్నది మడకం ప్రసాద్ దొరేనని ఆ పొలాన్ని దున్నుతుండగా అడ్డుకున్న తమపై దాడికి పాల్పడినట్లుగా ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ చెబుతున్నారు. ఈ విషయంపై ఇరువర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పరస్పరం పోలీస్‌లకు ఫిర్యాదులు చేసుకోగా ఎస్ఐ రాజేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## ఆరెకుల విద్యార్థులకు ప్రేరణ పురస్కారాలు

ప్రభాతవార్త- హన్మకొండ: ఆరె సంక్షేమ సంఘం నడికూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల అధ్యక్షులు లోకిటి నగేష్ అధ్యక్షతన ఆరె కుల విద్యార్థుల ప్రేరణ పురస్కార సన్మాన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆరె కుల విద్యార్థులకు వారి తల్లిదండ్రులను శాలువాలు మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు ఉపాధ్యక్షుడు కొల్హారి కందేరావు, ముఖ్య సలహాదారులు పేర్వాల లింగమూర్తి హాజరై విద్యార్థులను అభినందించి ఛత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రతిభ సాధించిన విద్యార్థులకు ప్రేరణ పురస్కారాలు అందించారు. మండల కమిటి ఉపాధ్యక్షుడు బచ్చాటి మోహన్‌రావు, కార్యదర్శి చల్లా రామారావు, పాల్గొన్నారు.




## మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలు చెల్లించండి

**రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య**

దమ్మపేట ఏజెన్సీ,జూన్ 25, ప్రభాతవార్త:



దమ్మపేట వ్యవసాయ మార్కెట్ యార్డు నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుల తుమ్మల సాంబయ్య మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్ కనీస వేతనాల కోసం చేసిన జీవో నెంబర్ 21 ను గెజిట్ చేసి జీవోను అమలు చేయాలని, మార్కెట్ కమిటీ ద్వారా వేతనాలు టీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని, 20 సంవత్సరాలుగా చాలీ, చాలని జీతాలతో జీవితాలు వెల్లదీయడం కష్టంగా ఉందన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలను పరిష్కరించి కనీస వేతనాలకు కృషి చేయాలన్నారు. ఈ నెల 30న నిర్వహించే చలో హైదరాబాదు కార్యక్రమమై చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిఐటియూ నాయకులు యాటల సోమన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రె సిడెంట్ సారిక రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ముస్తాక్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అ ధ్యక్షులు ఎండి. మహ్మద్, చాకర్ల లక్ష్మయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాడేపల్లి కిరణ్, కల్లూరు డివిజన్ ఉపాధ్యక్షులు వజీర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఐటియూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, ఉమ్మడిఖమ్మం జిల్లా 14 మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## వైభవంగా బోనాల మహోత్సవం

**హాజరైన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**

అశ్వారావుపేట రూరల్, జూన్ 25 ప్రభాతవార్త: ఆషాడ మాస పర్వదినాలను పురష్కరించుకొని మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ శివారులో వెంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ సన్నిధిలో బోనాల వేడక ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం దగ్గర నుండి బోనాలను శిరస్సు న ఎత్తుకొని మేళ తాళాలతో ఊరేగింపుగా వెళ్ళి స్వయంభుగా వెలసిన ఆలయంలో సమర్పించారు. అదే విధంగా నారాయణపురం గ్రామంలోని శ్రీ కట్టమైసమ్మ తల్లి దేవాలయం వద్ద బోనాల వేడుక కన్నుల పండువగా జరిగింది. ఈ రెండు గ్రామాల్లో జరిగిన బోనాల వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని మహిళలతో కలిసి బోనాలను ఎత్తు కున్నారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ క్రమంలో గ్రామంలో మహిళలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, మండపాటి మోహన్‌రెడ్డి, సంపూర్ణ, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నాగబత్తిని భాస్కర్‌రావు కృషి అభినందనీయం





## : వైరా ఎమ్మెల్యే రాములునాయక్

వైరా,జూన్25,ప్రభాతవార్త:

వైరా గుట్టబడిలో చదివిన దాదాపు 45 మంది విద్యార్థులు గురుకుల ప్రవేశానికి అర్హత సాధించారు. రాములునాయక్ స్వయంగా పాఠశాలకు వచ్చి వారికి ఆశీస్సులు అందించి జ్ఞాపకి, మెడల్, మెమొంటో అందజేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో నాగబత్తిని భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ విద్యఅనేది జీవితంలో వెలకట్టలేని ఆస్తి అని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న వ్యక్తి నాగబత్తిని భాస్కర్‌రావు అని కొనియాడారు. రోజు పాఠశాలకు ఆటోల ద్వారా విద్యార్థులు వసూనత ఉంటారని, వారందరికీ వివిధ స్వచ్ఛంద సంస్థలు, ధాతలు, తమ సొంతంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఆదర్శనీయం అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు మాట్లాడుతూ మా పాఠశాలలో దాదాపు 170 మంది విద్యార్థులు ఉన్నారని, మా స్టాఫ్ నాకు వెలకట్టలేదని ఆస్తి అని, వారందరి కృషి వలనే ఇది సాధ్యమవుతుందని, ఈ రోజున జిల్లాలోనే మా పాఠశాలకు మంచి పేరు ఉందని, సాక్షాత్తు డిఈవో తెలియజేశారని తెలిపారు. సరికొండ సూర్యనారాయణరాజు జ్ఞాపకార్థం సతీమణి, సరస్వతి రూపా విద్యార్థులకు డిక్షనరీలు అందించారు. 60 వసంతాలు నుండి 61 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న నాగబత్తిని భాస్కర్‌రావు, నాగవేణి దంపతులకు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి చైర్మన్ కోరిక మేరకు షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేల్పుల పావని, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, రామాలయం చైర్మన్ సత్యం బాబు, టిఆర్ఎస్ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు పసుపులేటి మోహన్‌రావు, కోఆప్షన్ బీబా, టిఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు సూర్యప్రకాశరావు, పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సత్య నారాయణ, మండల అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహా రావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, ప్రముఖ నృత్య కళాకారిణి, ఉపాధ్యాయు రాలు సరస్వతి రూపా, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరసిద్ధి వినాయక మదిర వార్షికోత్సవం

వైరా,జూన్25,ప్రభాతవార్త:

వైరాలోని గణేష్‌నగర్‌లో ఉన్న వరసిద్ధి వినాయక మదిరం 6వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రాత:కాల పూజలు గణేష్ పూజా కార్యక్రమం పంచామృత పండ్లతో అభిషేకాలు, గోపూజలు భక్తులు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వినాయక మందిరంలో నూకల అన్నపూర్ణ బృందం శ్రీవాసవి నటరాజ భజన వారిచే భజనా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వరసిద్ధివినాయక మందిర కమిటీ ఆధ్వరనయంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 ఎలక్ట్ నంబూరి మధుసూదనరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కౌన్సిలర్‌లు మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావులను ఘనంగా సన్మానించారు. తదుపరి మందిరంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధివినాయక మందిర కమిటీ అధ్యక్షులు పుప్పాల అనంతరామయ్య, సెక్రటరీ రంగా సత్యనారాయణ, కోశాధికారి మాదినేని లక్ష్మణరావు, కమిటీ సభ్యులు రంగా వాసవి, రాయపూడి రజని, మాదినేని నాగరాణి, రంగా ఝాన్సి, రాయల అన్నపూర్ణ, నంబూరి రామారావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి రమణ, రంగా సింహాద్రి, పిల్లలమర్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## జాలే శ్రీనుయాదవ్‌కు సన్మానం

కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన జాలే శ్రీను యాదవ్‌ను ఆదివారం సన్మానించారు.తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, గుంటూరు స్థాయిలో చుట్టగుంట పోలేరమ్మ తల్లి దేవస్థానం సన్నిధిలో తొలి వెలుగు జాతీయ పురస్కారాల సన్మానంకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి చందు సాంబశివరావు, పూర్వ నాసా శాస్త్రవేత్త డైరెక్టర్ సుతారి వెంకటకుమారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన పోలోజు రాజ్‌కుమార్ శాంతి కృష్ణ ఆచర్యా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహిత సమక్షంలో జాలే శ్రీను యాదవ్ పురస్కారాన్ని సేవా రంగంలో అందుకున్నారు.సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతూ పురస్కార సన్మాన పత్రంను అందజేశారు.

## డీవీ కృష్ణకు ఘన నివాళులు

కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం హరిచంద్రాపురం గ్రామంలో ఆదివారం ప్రజాపంథా ఆధ్వర్యంలో డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతిని ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా డీవీకే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డీవీ కృష్ణ ఆశయాలను కొనసాగించేందుకు విప్లవ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్‌వీ రాకేష్ పిలుపు నిచ్చారు.







## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రాములునాయక్

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 25





సింగరేణి మండలంలో ఆదివారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని ఎర్రబోడుకు చెందిన ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు వదిన నర్సింగ్ జ్యోతి ఇటీవల మరణించటంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం విశ్వనాధపల్లికి చెందిన హాలావత్ సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. బాదిత కుటుంబాలకు అండగా ఉంటానని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, మండల బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు పెదబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, సర్పంచ్‌లు కురసం సత్యనారాయణ,మాలోతు కిషర్, నాయకులు తోటకూరి పిచ్చయ్య, ముత్యాల సత్యనారాయణ, పసుపులేటి మోహనరావు, అజ్మీరవీరన్న, బాగం నాగేశ్వరరావు,ముత్యాల వెంకట అప్పారావు, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, అడపా పుల్లారావు, జాంలా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కామేపల్లిలో 15రోజుల పాటు ఉచిత శిక్షణ

### లేబర్ కార్డు కలిగి 45ఏళ్ళ లోపు వారు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి



**కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :** లేబర్ కార్డు ఉండి 45సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారికి కామేపల్లి రైతు వేదికలో సోమవారం నుండి 15రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగు తుందని ఖమ్మం ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎండి హసీబ్,కామేపల్లి ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి ఆదివారం తెలిపారు.తాపిమేస్త్రీ, పెయింటింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రిషియన్, రాడ్ వెండింగ్‌ల కోర్సులలో 15రోజులు ఉచిత శిక్షణ ఇచ్చి అనంతరం రూ.4,500లు స్టయిఫండ్‌తో పాటు శిక్షణ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణలో ఉచితంగా భోజనం, టీ, బ్యాగు, టి షర్టు,హెల్మెంట్, పెన్, బుక్ ఇవ్వడం జరుగుతుందన్నారు.శిక్షణ పొందగోరు వారు ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, లేబర్ కార్డు జిరాక్స్‌తో పాటు 3చిన్న సైజ్ ఫోటోలతో కామేపల్లి రైతు వేదికకు హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు...9440242942,9676129769లను సంప్రదించాలన్నారు.




## వానాకాలం వ్యాధులపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

*కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త*





వానా కాలం వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు నవ్యకాంత్, తబస్సుమ్ సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, కలరా, టైఫాయిడ్, మెదడువాపు తదితర వ్యాధులు దోమల వలన విజృంభించే అవకాశం ఉన్నందున తదుపరి చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్తలను, పర్యవేక్షకులకు, ఆశాలను వైద్యులు కోరారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులుపట్ల అప్రమత్తంగా ఉండాలని, వానాకాలం వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. గ్రామాల్లో ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్యులు సిబ్బందిని కోరారు.

## మహిళా కాంగ్రెస్ కల్లూరు అధ్యక్షురాలిగా శ్రీలత నియామకం పట్ల హర్షం

*కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త*

కల్లూరు మండల మహిళా కాంగ్రెస్ కల్లూరు అధ్యక్షురాలిగా ఇజ్జగాని శ్రీలత నియామకం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన సిఎల్పి నేత భట్టి విక్రమార్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. శ్రీలత ఎంపిక పట్ల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వణుకూరు నరసింహారెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు వెంకటకృష్ణ, కుక్క అంజయ్య, సత్యం, నరసింహారెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి జట్పిటిసి ఆర్థిక సహాయం

*కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన అయిలూరి కృష్ణారెడ్డి కుటుంబాన్ని జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నపూర్ణ, కృష్ణవేణికు రూ. 10 వేలు వితరణ చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తరఫున రావాల్సిన ఆర్థిక సహాయాలను అందిస్తామని జట్పిటిసి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మచ్చా హనుమంతరావు, బారిష్టర్ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నియంత్రణల వద్ద రక్షణ ఏర్పాటు చేయాలి

*కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త*

విద్యుత్ నియంత్రణల వద్ద రక్షణ ఏర్పాటు చేయాలని ప్రజలు విద్యుత్ వినియోగదారులను కోరుతున్నారు. కల్లూరులోని పెద్ద చెరువు కట్టపై ఉన్న నియంత్రిక అలాంటి రక్షణ లేకపోవడం వలన పశువులు నిత్యం ప్రజలు నిత్యం పొలాల వైపు లక్ష్మీపురం వైపు రాకపోకలు కొనసాగుతుంటాయి. దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు తెలుపుతున్నారు. కనుక విద్యాశాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా మండల పరిధిలోని పెద్దకోరుకొండి, కల్లూరు, బత్తులపల్లి విద్యుత్ ఉప కేంద్రముల పరిధిలో కొన్ని చోట్ల ఇలాగే ఉన్నాయని, రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

*తల్లాడ, జూన్ 25, ప్రభాతవార్త*



ఉద్యమకారులకి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఉద్యమకారుల ఫోరం సత్తుపల్లి నియోజకవర్గ ఇంఛార్జి మోదుగు ఆశీర్వాదం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన తల్లాడలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ సమావేశం ఆదివారం మండల అధ్యక్షులు బోడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోదుగు ఆశీర్వాదం మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం సంక్షేమ బోర్డుకి రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేయాలని, రూ. 25 వేలు పెన్షన్ ఇవ్వాలని, 300 గజాల స్థలం ఇవ్వాలని, డబుల్ బెడ్రూం ఇవ్వాలని, హెల్త్ కార్డులు, రైలు పాస్, బస్‌పాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలగారంలో అంబేద్కర్, జగజ్జీవన్‌రావు విగ్రహాల ఆవిష్కరణ

*తల్లాడ, జూన్ 25, ప్రభాతవార్త*



మండల పరిధిలోని తెలగారం గ్రామంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహాలు ఆవిష్కరించనున్నట్లు ఎంఆర్‌పిఎస్ జాతీయ కోర్ కమిటి సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరవుతారని కార్యక్రమానికి మండలంలోని అంబేద్కర్‌వాదులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మకి ప్రతిభా సేవ అవార్డు

*తల్లాడ, జూన్ 25, ప్రభాతవార్త*



తల్లాడకు చెందిన లీగా వాలంటీర్ గొల్లమందల పద్మకు ప్రతిభా సేవా అవార్డు లభించింది. ఆదివారం ఖమ్మం గట్టయ్య సెంటర్ పరిధిలోగల సమావేశ ప్రాంగణంలో ఆమెను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు.

**నంది సేవా పురస్కార్ అవార్డు సొంతం చేసుకున్న ఎన్‌జిఓ శ్రీనివాస్....**

అలాగే అన్నారుగూడెంకు చెందిన మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ నిర్వాహకులు ఇస్నేపల్లి శ్రీనివాస్‌కు నంది సే వా పురస్కార్ అవార్డు దక్కింది. రెండు దశాబ్దాల కాలం నుండి గిరిజన, పేద దళిత బహుజన రైతులకు భూ బాధితులకు చేస్తున్న సేవలు, సహాయ సహకారాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ ఫౌండర్ చైర్మన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాసు నంది సేవా అవార్డు ప్రధానం చేసి, నంది అవార్డు గ్రహీతగా బిరుదునందించి ఆయన సేవలను కొనియాడారు. అవార్డులు దక్కటం పట్ల తల్లాడ ప్రముఖులు తదితరులు వారిని అభినందించారు.

## నేడు జరిగే పాఠశాలల బంద్‌ను జయప్రదం చేయండి -ఏబీవీపీ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ పిలుపు మేరకు భద్రాచలం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అశోక్‌నగర్ కాలనీ నందు ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దశాబ్ది కాలం గడిచిన కూడా ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాల వరకు పూర్తిగా విద్యను నిర్వీర్యం చేసిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో కేజీ టూ పీజీ ఉచిత నిర్బంధ విద్య అంటూ ప్రకంపనలు పలికి వారి హామీలను అమలు చేయకుండా రేష్నలైజేషన్ పేరు మీద 8,624 ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారని, ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేవని, 6800 ప్రాథమిక పాఠశాలలో ఒకే టీచర్ ఉన్నారని, 596 మండలాల్లో 578 మండలాలకు విద్యా అధికారులు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా పలు సమస్యలు పరిష్కార దిశగాకు పోరాటంగా జూన్ 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ భద్రాచలం నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్, నగర ఉపాధ్యక్షుడు వాసు, సాయిప్రసాద్, విజ్జాడ గిరీష్, చంటి, తరుణ్, నిఖిత, సత్తిపండు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సారపాక గ్రేటర్, వనిత సారపాక ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

*సారపాక ప్రభాతవార్త:*



వాసవి క్లబ్ సారపాక గ్రేటర్, వనిత సారపాక వారి ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ అనే నినాదంతో సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు సేవా కార్యక్రమాలలో ఉన్నటువంటి రైతులకు, సైనికులు భారీ ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పేద ప్రజలకు వస్త్రాలు అత్య అవసర సరుకులు పంపిణీ చేశారు. మాజీ సైనికులు నారపరెడ్డి, రైతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐఈసీ ఆఫీసర్ బండారు వెంకటేశ్వర్లు, ఐపిసి ఆఫీసర్ మంకల మల్లేశ్వర్, రీజన్ చైర్ పర్సన్ చిత్తలూరు రమేష్, రీజియన్ సెక్రటరీ చిత్తలురి ఉమ, జెడ్‌సి జోన్ చైర్ పర్సన్, క్లబ్ అధ్యక్షులు కంచర్ల వీరభద్రరావు, కేతేపల్లి భవాని, కార్యదర్శి బచ్చు సతీష్, పచ్చి పులుసు లక్ష్మీతేజ, కోశాధికారి కేదారిశెట్టి సోమేశ్వరరావు, కంటాల సింధు, జిల్లా సహాయ కార్యదర్వులు పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, కేతేపల్లి ప్రవీణ్, రేపాక రాజ్యలక్ష్మి, వనమా వాసవి, గోకవరపు భవాని, శ్రీకాకొల్లి సునంద, గుంటుపల్లి స్వప్న, బిందు, మల్లీశ్వరి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 84వ వారం చేరిన మీకోసం మేమున్నాం సహాయక సమితి అన్నదానం

*చర్ల ప్రభాతవార్త:*

మీకోసం మేమున్నాం సహాయక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతి ఆదివారం అన్నదానం 84వ వారం కార్యక్రమంలో భాగంగా కుప్పా విద్యారణ్య శిరీషల వివాహ మహోత్సవం సందర్భంగా తల్లిదండ్రులు కుప్పా రాజారావు, మాష్టారు వెంకటర్నతం దంపతుల రూ.4వేల వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది సంతకు వచ్చిన ఆదివాసీలు ఎంతో ఆత్రంగా, ఎప్పుడూ లేనంత మంది రావడం సంతోషకరం, ఇదే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా ముందుకొచ్చి, తమ తమ శుభకార్యాలను ఈ పేదింటి వారితో పంచుకొని, వీరి పాలిట వరంగా మారాలని చైర్మన్ నీలి ప్రకాస్ కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, రమణారావు, రంగు వెంకట్, సొల్లంగి నాగేశ్వరరావు, మర్ల ప్రసాద్, రాజా, దొడ్డ ప్రభుదాస్, యాలం నర్సింహారావు, భద్రం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. ప్రతి గడప గడపకు వెళ్తాం...


**బిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టి ప్రజలను చైతన్యపరుస్తాం**

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,జడ్‌పిటిసి ప్రవీణ్‌నాయక్**





**కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:**
కేంద్ర,రాష్ట్రంలో ఇక వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు,పాలేరు నియోజకవర్గ నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి,జడ్‌పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ అన్నారు.కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి అధ్యక్షతన నూనత గ్రామ శాఖ కమిటీని నియమించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దిమ్మెను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు,పాలేరు నియోజకవర్గ నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.గ్రామంలోని యువకులు,కాంగ్రెస్ శ్రేణులు ముచ్చర్ల క్రాస్ రోడ్ నుండి భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా గ్రామానికి చేరుకొని గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు చేయబోయే రూ.2లక్షల రుణమాఫీ, సొంత ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం, 2లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇంట్లో ఇద్దరికి ఫించన్, 4వేల నిరుద్యోగ భృతి అంశాలను వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ....యువకులకు రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ ప్రాముఖ్యత,18 నుండి 15సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.కేసీఆర్ నియంతృత్వ పరిపాలనకు కమిషన్ల దందాకు అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీతోనే అసలైన అభివృద్ధి సంక్షేమం సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు.కర్ణాటక, చత్తీస్‌గడ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, అలాగే తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తే నెరవేరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మండల యూత్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సర్పంచ్‌లు మాలోతు రామచందర్, ధరావత్ బాలు, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలునాయక్, జక్కంపూడి శ్రీను, ఉప సర్పంచ్‌లు బానోతు బాబు,భూక్యా సునీత శ్రీరామ్‌లు, బానోతు ఉపేందర్, సిరిపురం రవి, దాసరి శ్రీను, గడిపల్లి సైదులు, సాతానిగూడెం గ్రామ శాఖ కీసర నర్సిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంద్ర వెంకటయ్య, శ్రీను, సూర నాగేశ్వరరావు, రాము, ఎస్‌కె మేర, బాబునాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, ఆలోతు మోహన్, మాలోతు ప్రేమ్‌కుమార్, బానోతు బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.






## 'మానవ సేవే మాధవ సేవ'గా భావించాలి



**నేలకొండపల్లి, జూన్ 25 ప్రభాతవార్త॰**
ప్రతి ఒక్కరు 'మానవ సేవే మాధవ సేవ'గా భావించి సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సత్యసాయి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు వెల్లడించారు. ఆదివారం కొత్త కొత్తూరు గ్రామం నందు సత్యసాయి సేవా సమితి, గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు వెన్నపూసల సీతారాములు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రమేష్, సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుధాకర్, సత్యసాయి సేవా సమితి సభ్యులు జివి రమణగుప్తా, కొత్తకొత్తూరు గ్రామ పెద్దలు పాగర్తి సుధాకర్, ఆంజనేయులు, వెంకటరామారావు, తులసీబాయి, కళ్యాణం నాగేశ్వరరావు, వల్లాల కృష్ణ, రావెళ్ళ వెంకటేశ్వరరావు, రాచకొండ లింగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సేవలు చేయడం అభినందనీయం



**నేలకొండపల్లి, జూన్ 25 ప్రభాతవార్త॰**
వాసవి క్లబ్స్ ద్వారా పేద ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ రుద్రంగి రవిశవెల్లడించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి106ఏ ఫిఫ్త్ రీజియన్ క్లబ్ పరిధిలోని నాలుగు క్లబ్‌లు నేలకొండపల్లి నందు డాన్ టూ డస్క్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఆదివారం ప్రతి క్లబ్ నుంచి పేద వర్గాల ప్రజలను ఎంపిక చేసి వారికి అవసరమైన వస్తువులు, నిత్యావసర సరుకులు, వస్త్రాలు, ఇతర రకాల వస్తువులు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ రుద్రంగి రవిశశి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పల్లపోతుల శ్రీనివాస్ సమక్షంలో పంపిణీ చేసారు. రైతులకు వ్యవసాయ పరంగా ఉపయోగపడే పనిముట్లు, ఎరువులు, సైనికుల కుటుంబాలను గౌరవించడం, పేద ఆర్యవైశ్యులకు బియ్యం, నిత్యావసర సరుకులు, నిరుపేద కుటుంబాల వారికి చీరలు, దోవతులు, సెక్యూరిటీ గార్డులకు శాలువాలతో సత్కరించి గౌరవించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే, కొత్తకొత్తూరు, రాజేశ్వరపురం, బోదులబండ క్రాస్ రోడ్‌లలో వెల్‌కమ్ బోర్డులు, సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి మాజీ అధ్యక్షుడు దోసపాటి రామకృష్ణ, రీజియన్ సెక్రటరీ కొత్తా రాణి, జోన్ చైర్మన్స్ షరాబు పవన్‌కుమార్, కొత్తా కరుణ, తెల్లాకుల జయశ్రీ, గెల్లా కృష్ణారావు, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తెల్లాకుల అశోక్, అధ్యక్షుడు కొత్తా సోమశేఖర్, దోసపాటి ఉషారాణి, దోసపాటి నాగేశ్వరరావు, కందుకూరి సోమశేఖర్‌గుప్తా, తెల్లాకుల వెంకటేశ్వరరావు, కార్యదర్శులు చారుగుళ్ళ స్వాతి, నాగసాయి, కోశాధికారులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పీవైఎల్ 8వ,రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా లక్ష్మీనారాయణ**



**కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:** ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) 8వ,రాష్ట్ర మహాసభలు జూలై 4,5వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరుగుతాయని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా లక్ష్మీనారాయణ తెలిపారు.మహాసభల విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వాలు, పాలకులు, యువత పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉన్నారన్నారు. నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తప్పుడు దోరణులతో తమ జీవితాలను చిన్నా భిన్నం చేసుకుంటున్నారన్నారు. దేశంలో యువశక్తిని ఉపయోగించి దేశ భవిష్యత్తును, దేశ అభివృద్ధిని ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన పాలకులు, ప్రభుత్వాలు పెట్టుబడుదారులకు, ప్రైవేట్ సంస్థలకు దేశాన్ని నిలువునా అమ్ముతున్నారన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో దేశంలో, రాష్ట్రంలో ఉన్న యువత ఐక్యతను ప్రదర్శించడం కోసం ఈ మహాసభలను ఉపయోగించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోబోతుందన్నారు. జూలై 4న ఇల్లందు పట్టణంలో జరిగే బహిరంగ సభలో యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ మండల కార్యదర్శి కోలా దర్గయ్య, కోలా సాయికిరణ్, కర్నాటి శ్రీను, రవి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్కల స్వైర విహారాన్ని నియంత్రించండి

**పొన్నెకల్లు గ్రామస్తులు డిమాండ్**



**కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :** కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో వీధి కుక్కలు, పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.గేదెలు, గ్రామ ప్రజలు, పిల్లలపై దాడి చేస్తున్నాయి.ప్రతిరోజు కుక్కలు గాయపరుస్తున్న సంఘటన జరుగుతుంది.ఈ విషయమై అధికారులు,ప్రజాప్రతినిధులు,పాలకులు పిచ్చి కుక్కల స్వైర విహారాన్ని సత్వరమే నియంత్రించి భయాందోళనలను తొలగించాలని,ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు ఆదివారం డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# సాయిలిప్సికను ఆశీర్వదించిన మల్లిబాబుయాదవ్

కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బొమ్మగాని సాయి లిప్సిక ఓణిల అలంకరణలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం పాల్గొని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బొమ్మగాని సైదులు, గోవిందమా, నాగేశ్వరరావు, తొండల ముత్తయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.



# వరద హామీలు అమలయ్యేదెప్పుడూ ...?

**-గత సంవత్సరం గోదావరి వరదల్లో హామీలు గుప్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

**-మళ్ళీ ముంచుకొస్తున్న వరదల కాలం**

**-అయోమయంలో గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు**

**-ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న వరద బాధిత కుటుంబాలు**





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



గత సంవత్సరం వచ్చిన గోదావరి వరదలు తలుచుకుంటేనే ముంపు ప్రాంత ప్రజలకు నిద్ర పట్టడం లేదు. గోదావరి వరదలు సంబవించిన సమయంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ముంపు వాసులకు ధైర్యం నింపే విదంగా ఎన్నో హామీలను గుప్పించారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ భద్రాచలం వచ్చి గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు సురక్షితమైన ప్రాంతాలలో ఇండ్లు నిర్మాణం రూ.10వేల కోట్లతో గోదావరి వరద ముంపుకు గురవ్వకుండా శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని ఈ ప్రాంత వాసులకు హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు అట్టి హామీలు ఏమీ నెరవేరకపోవడంతో గోదావరి పరివాహక గ్రామాలు ప్రజలు ఆందోళన వెలుబుచ్చుతున్నారు. ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలించి గృహాలను నిర్మించి ఇస్తామనే హామీని వరద బాధితులు గట్టిగా నమ్మారు. కానీ ఇంతవరకు ఆ ఊసే లేకపోవడంతో వరదల్లో కూలిపోయిన ఇండ్ల స్థానంలో మరలా



నూతనంగా ఇండ్లు నిర్మించుకోవాలా వద్దా అనే డైనమాలో పడ్డారు. దుమ్ముగూడెం మండలంలోని గత సంవత్సరం వచ్చిన గోదావరి వరదల్లో సున్నంబట్టి, కే.కాశీనగరం, ఎల్.ఎన్.రావుపేట, వర్కీషాపు, తదితర గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అనేక ఇండ్లు నేలమట్టం అయ్యాయి. ఆ దృశ్యాలను జ్ఞప్తిక వచ్చినప్పుడెల్లా వరద బాధిత కుటుంబాలకు నిద్ర పట్టడం లేదు. అదిగో .. ఇదిగో అంటూ కాలం తిరిగి వచ్చేసిందని, మరలా వరదల సమయం రానేవచ్చిందని ఆందోళనలను వెలుబుచ్చుతున్నారు. గత సంవత్సరం గోదావరి వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ అనుదీప్, మరికొందరు ప్రజాప్రతిని ధులు, అదికారులు సున్నంబట్టి, కాశీనగరం, పర్ణశాల గ్రామాలను సందర్శించారు. ప్రజలకు అనేక హామీలు, భరోసాను అందించారు. వరద ముంపుకు గురైన కుటుంబాలకు రూ.10వేలు, బియ్యం, పప్పు తప్ప ఇంకేమీ సహాయం ప్రభుత్వం ద్వారా వారికి అందలేదు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు, అందించిన చిరుసహాయంతో నాలుగైదు నెలల పాటు సర్వం కోల్పోయిన వరద బాదిత కుటుంబాలు నెట్టుకొచ్చాయి. తరువాత ఏ అధికారి కానీ ప్రజాప్రతినిధులు కానీ తమ వైపు చూడలేదని వాపోతున్నారు. అసలు ఆయా ముంపు గ్రామాలలో ఉండలా వద్దా అనే డైనమాలో పడ్డారు. మళ్ళీ వరదలు వచ్చే సమయం రావడంతో వరదలను తలుచుకుంటే వారికి వెన్నులో వణుకు పడుతుంది. అప్పో సొప్పో చేసి కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇండ్లు నిర్మించుకుందామనుకుంటే ప్రభుత్వం ఇచ్చిన హామీలు గుర్తుకువచ్చి సురక్షిత ప్రాంతాల వద్ద తమకు శాశ్వతమైన ఇళ్ళు ప్రభుత్వం నిర్మిస్తుందనే ఆశ ఒక పక్క, గూడు లేకపోవడంతో నివసించేది ఎలా అని నిరాశతో సతమతమవుతూ నది పరివాహక గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఏది ఏమైనా గోదావరి వరదల వల్ల ముఖ్యంగా దుమ్ము గూడెం మండలంలోని పూర్తి నష్టం వాటిల్లుతున్న సున్నంబట్టి, వర్కీషాపు, కే.కాశీ నగరం, ఎల్.ఎన్. రావుపేట గ్రామాలకు చెందిన వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## నిరంతరం 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా

**-బీటీపీఎస్‌తో విద్యుత్ కొరత తీరింది**

**-ఎంత డిమాండ్ వచ్చినా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా సరఫరా**

**-మణుగూరులో బీటీపీఎస్ నందు ప్రాజెక్టు హాస్టల్ ప్రారంభించిన జెన్కో సీఅండ్ఎండీ డి.ప్రభాకర్‌రావు**




**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:** నిరంతరం 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఎంత డిమాండ్ వచ్చినా సరఫరాకు అంతరాయం లేకుండా చూస్తున్నామని జెన్కో సీఅండ్ఎండీ డి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలంలోని 1080(4 270) మెగా వాట్ల సామర్థ్యం గల భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం(బీటీపీఎస్) నందు నూతనంగా నిర్మించిన ప్రాజెక్టు హాస్టల్ ప్రారంభించి కొత్త క్వార్టర్స్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఏర్పడ్డాక మొదటి స్టేషన్ భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ అని ఇది రావడంతో చాలా వరకు రాష్ట్రంలోవిత్యుత్ కొరత తీరిందన్నారు. ఎలాంటి బ్రేక్ డౌన్, షట్‌డౌన్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రం రాకముందు ఫీక్ డిమాండ్ 13,168 మెగా వాట్ల విద్యుత్ ఉండగా ఇప్పుడు రాష్ట్రం వచ్చిన తర్వాత గత మార్చిలో 15,497 మెగావాట్ల ఫీక్ డిమాండ్ నమోదైందన్నారు. అన్ని రకాల వినియోగదారులకు ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతరం 24 గంటలు సరఫరా చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సమిష్టిగా పని చేస్తూ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. సంవత్సరంలోపు జెన్కో క్వార్టర్స్ పూర్తి చేస్తామన్నారు. రైల్వే లైన్ పనులు జరుగుతున్నాయని, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెన్కో డైరెక్టర్లు ఎ.అజయ్, ఎం.సచ్చిదానందం, బి.లక్ష్మయ్య, జగత్‌రెడ్డి, సీహెచ్ వెంకటరాజ్యం, సీఈలు బి.బిచ్చన్న, జి.శ్రీనివాసరావు, పీవీ శ్రీనివాస్, ఎస్ఈలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

